/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
మంగళవారం
05-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 216
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, మంగళవారం, తిథి : షష్టి మ.03.46 వరకు, నక్షత్రం: భరణి, ఉ:09.00 వరకు, వర్జ్యం: సా.09.10-10.47 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.33-09.23 వరకు, రాహుకాలం: మ.03.19-04.51 వరకు




## మూగబోయిన ఆ స్వరం

ఇస్రో శాస్త్రవేత్త వలర్మతి మృతి..

తొలి మహిళగా ఆమె పేరిట రికార్డు..

చంద్రయాన్-3 ప్రయోగం సమయమే చివరి కౌంట్ డౌన్

2



## చంద్రయాన్ 3.. విరామ దశ

చంద్రుడిపై విక్రమ్ ల్యాండర్ పనితీరు అద్భుతం

ల్యాండర్ సేఫ్ ల్యాండింగ్‌కు మరోమారు పరీక్ష

మరోమారు పరిశీలించిన ఇస్రో శాస్త్రవేతలు

**బెంగళూరు, సెప్టెంబర్ 4 :** జాబిల్లిపై ప్రస్తుతానికి చంద్రయాన్ 3 పక్షం రోజుల విరామ విశ్రమ దశకు చేరుకుంది. చంద్రుడి ఉపరితలంపై పక్షం రోజుల ..మిగతా 2లో



## స్టాలిన్‌ను బర్తరఫ్ చేయాల్సిందే..

ఉదయనిధి వ్యాఖ్యలపై దుమారం

ఇండియా కూటమి క్షమాపణలు చెప్పాలి

రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మండిపాటు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 :** సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిది స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సనాతన ధర్మాన్ని డెంగీ, మలేరియాతో పోల్చి దానిని సమూలంగా నిర్మూలించాలంటూ స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై ..మిగతా 2లో



## నా వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు

సనాతన ధర్మనిర్మూలన సమర్థనీయమే

కుల విభేదాలను మాత్రమే ఖండించా.. మళ్లీ మళ్లీ అదే చేస్తా..

ఉదయ నిధి స్టాలిన్

**చెన్నై, సెప్టెంబర్ 4 :** సనాతన ధర్మంపై నేను చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగిన వేళ తమిళనాడు మంత్రి ఉదయ నిధి స్టాలిన్ మీడియాతో మరోసారి స్పందించారు. నేను కుల భేదాలు నశించాలన్నానని, కేవలం హిందుత్వలోనే కాకుండా అన్ని మతాల్లోనూ ఈ భేదాలు పోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. నిన్నటి ..మిగతా 2లో

### మంచిమాట

కోట్లు కూడబెట్టి కడుపునిండా తినలేని వారి కంటే కష్టాన్ని నమ్ముకుని కడుపునిండా తినేవారే అదృష్టవంతులు.

శుభోదయం

## కేసీఆర్ మళ్లీ వస్తేనే..

# అభివృద్ధి



### లేకుంటే కరెంట్ చీకట్లో మగ్గాల్సిందే

బీజేపీ జమిలి పేరుతో ఎన్నికల డ్రామాలు

డిక్లరేషన్ నాటకాలపై పారాహుషార్

అబద్దాలతో ఓట్లడిగే వారిని దూరం పెట్టాలి

75 వేల కోట్ల రైతుబంధు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్

ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు

బీజేపీ ఎన్ని జెమిలీలు తెచ్చినా జంబ్లింగ్‌లు చేసినా బీఆర్ఎస్ విజయం మాత్రం ఖాయం

**జనగామ, సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** కొంత మంది డిక్లరేషన్ అంటూ నాటకాలకు తెరలేపుతున్నారు. కానీ ప్రజలు మాత్రం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్య మంత్రి చేయాలని సెల్ఫ్ డిక్లరేషన్ చేశారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. మేము అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నాం, ఇతరులు అబద్దాలు చెప్పి ఓట్లు అడుగుతున్నారని స్పష్టం చేశారు. కేసీఆర్ మూడోసారి గెలిస్తే అభివృద్ధి కొనసాగుతుంది. ఇతరులు గెలిస్తే అభివృద్ధికి కుంటు పడుతదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటలు వస్తున్న కరెంటు.. వేరే ప్రభుత్వం వస్తే కరెంట్ వచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వికలాంగులకు 4 వేల రూపాయల పెన్షన్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కింది. 75 వేల కోట్ల రైతు బంధు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని అలాగే రైతు రుణమాఫీ చేస్తున్న ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎవరెన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ మాత్రం బీఆర్ఎస్‌దేనని తేల్చిచెప్పారు. బీజేపీ జమిలి పేరుతో ఎన్నికల డ్రామాలు ఆడుతున్నది. బీజేపీ ఎన్ని జెమిలీలు తెచ్చినా జంబ్లింగ్‌లు చేసినా బీఆర్ఎస్ విజయం మాత్రం ఖాయమన్నారు. దక్షిణభారతంపై బీజేపీ చూస్తున్న చిన్న చూపుకు తగిన రీతిలో.. ఈ ప్రాంత ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెప్తారన్నారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో, దేశంలో కూడా కీలకపాత్ర పోషిస్తుంది. అధికారం ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి చేయకుండా, అధికారం లేని రాష్ట్రాల్లో ఎలా చేస్తారని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో పాలకుర్తి ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.



## యాదాద్రికి ధీటుగా వల్మిడి

ఆలయ అభివృద్ధి కోసం పట్టు విడవని విక్రమార్కుడు దయన్న

సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు



02

## పార్లమెంట్ సమావేశాలపై కాంగ్రెస్ స్ట్రాటజీ



అనుసరించాల్సిన వ్యూహాలపై సోనియా సమీక్ష

నేడు కాంగ్రెస్ నేతలతో ప్రత్యేకంగా చర్చ

'ఇండియా' కూటమి ఎంపీలతో సమావేశం ఏర్పాటు

మరోవైపు ఇండియా నేతలతో ఖర్గే నివాసంలో చర్చలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 :** పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ పార్లమెంటరీ స్ట్రాటజీ గ్రూప్ మంగళవారం సమావేశం కానుంది. దీనికి ఆ పార్టీ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ అధ్యక్షత వహించనున్నారు. ఇదే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తన నివాసంలో 'ఇండియా' కూటమి ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఐదు సిట్టింగ్‌లతో ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకు ప్రభుత్వం పిలుపు నిచ్చింది. ఈమేరకు ఉభయసభల సెక్రటేరియట్‌లు నోటిఫికేషన్లు ఇచ్చాయి. ఈ ప్రత్యేక సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయం, ప్రైవేటు మెంబర్స్ బిజినెస్ వంటివి ఉండవు. ఏడవ లోక్‌సభ 13వ సమావేశం ఐదు రోజులు జరుగుతుందని లోక్‌సభ సెక్రటేరియట్, రాజ్యసభ 261వ సమావేశాలు ఐదు రోజులు అంటే 18నుంచి 22 వరకు జరుగుతాయని రాజ్యసభ సెక్రటేరియట్ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నాయి. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటు చేస్తున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఇదే మొదటిది కావడం విశేషం. 2017 జూన్ 30న జీఎస్‌టీ అమలు కోసం లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశం ఏర్పాట చేసినప్పటికీ పూర్తి ..మిగతా 2లో

## టార్గెట్.. తెలంగాణ

తెలంగాణపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్

రాష్ట్రానికి రానున్న సోనియా, రాహుల్, ఖర్గే తదితర ఏఐసీసీ అగ్రనేతలు

రాష్ట్ర నాయకత్వానికి చేయూత ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం సిద్ధం

ఐదు గ్యారంటీ కార్డు స్కీంలతోపాటు బీసీ, మైనార్టీ, మహిళా డిక్లరేషన్ల ప్రకటనకు టీపీసీసీ ఏర్పాట్లు

16నుంచి భారీ ఎత్తున కార్యక్రమాలు

16న హైదరాబాద్ వేదికగా సీడబ్ల్యూసీ సమావేశాలు

17న విస్తృతస్థాయి వర్కింగ్ కమిటీ భేటీ

19న 119 నియోజకర్గాల్లో ప్రచారహోరు



**హైదరాబాద్, సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించిన కాంగ్రెస్ పార్టీ అందుకు అనుగుణంగా వేగంగా పావులు కదుపుతోంది. తెలంగాణలో పాగా వేయడం లక్ష్యంగా కార్యక్రమాలకు ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా ఈనెల 16వ తేదీ నుంచి సీడబ్ల్యూసీ సమావేశాలకు హైదరాబాద్ వేదిక కానుంది. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ అధిష్ఠానం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ సమావేశాలు జరగనున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి, సీడబ్ల్యూసీ ఏర్పాటు తర్వాత.. తొలిసారిగా హైదరాబాద్‌లో ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలకు సంబంధించిన వివరాలను పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మీడియాకు తెలిపారు. 16వ తేదీన జరిగే సమావేశానికి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, సీడబ్ల్యూసీ సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు, ..మిగతా 2లో

## మాఫీ పొందిన రైతులకు బ్యాంకులు రుణాలివ్వాలి

ఇంకా రుణమాఫీ అందని రైతులు..

1.6 లక్షలు రాష్ట్ర ఆర్థికశాఖ

మంత్రి హరీశ్‌రావు వెల్లడి

వారికి వెంటనే అందజేయాలని బ్యాంకులకు ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** సాంకేతిక, ఇతర కారణాల వల్ల సుమారు 1.6 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. వీరికి వెంటనే రుణమాఫీ సొమ్ము అందజేయాలని ఆదేశించారు. రైతు రుణమాఫీపై సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో బ్యాంకర్లతో హరీశ్‌రావు ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్రెడ్డి, సీఎస్ శాంతికుమారి, స్పెషల్ సీఎస్ రామకృష్ణరావు, వివిద బ్యాంకుల అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ... రుణమాఫీకి సంబంధించి ప్రతి రూపాయి రైతు చేతికి వెళ్లాలన్నది సీఎం కేసీఆర్ ఆకాంక్ష అన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ఇప్పటికే రూ.లక్షలోపు రుణాలు మాఫీ చేసిందన్నారు. మిగతావారికి ప్రాధాన్యక్రమంలో రుణమాఫీ జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 18.79 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ.9,654 కోట్లు ఆర్థికశాఖ విడుదల చేసిందన్నారు.17.15 లక్షల మందికి రుణమాఫీ డబ్బులు వారి ఖాతాల్లో చేరాయన్నారు. బ్యాంకు ఖాతాలు పనిచేయకపోవడం, అకౌంట్లు క్లోజ్ చేయడం, అకౌంట్ నంబర్లు మార్చడం, బ్యాంకుల ..మిగతా 2లో



## గోదావరిలో మళ్లీ జలకళ!

నెల విరామం తర్వాత పెరుగుతున్న ప్రవాహాలు

శ్రీరాంసాగర్, కడెం, ఎల్లంపల్లి, సరస్వతి ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేత

కృష్ణా పరీవాహకంలో మాత్రం ఇంకా కరువు ఛాయలే!

2

## బీజేపీలో దరఖాస్తుల వెల్లువ!



ఎన్నికల్లో పోటీకి తొలిరోజే 182 దరఖాసులు..

ఆశావహుల నుంచి భారీ స్పందన...

మీడియాతో మాట్లాడకుండా వెళ్లాలన్న కిషన్ రెడ్డి

మాట్లాడితే దరఖాస్తులు పక్కన పెట్టాలని ఆదేశం

10వ తేదీ వరకు స్వీకరణ...

ఆ తర్వాత దశల వారీగా వడపోత

వివరాలు.. 2లో

### మేరా మాటి.. మేరా దేశ్

అన్ని రాష్ట్రాల మట్టితో స్మారక స్థూపం

మట్టి సేకరణలో పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపు



## సమాజంలో గురువుల పాత్ర వెలకట్టలేనిది

ఉపాధ్యాయులందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, జ్ఞానం పెంపొందించి, లక్ష్యం పట్ల వారికి స్పష్టమైన అవగాహన కలిగించి, కార్యసాధకులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన ..మిగతా 2లో

## చంద్రయాన్ 3.. విరామ దశ

(మొదటిపేజీ తరువాయి)

పగటిరోజులు దాటి ఇప్పుడు చీకటి రోజుల అవస్థ ఆరంభమైంది. దీనితో ఒక్కరోజు ముందు ప్రజ్ఞాన్ రోవర్ ఆదివారం సెంచరీ కదలిక తరువాత పూర్తిగా నిద్రావస్థలోకి జారుకుంది. కాగా సోమవారం విక్రమ్ ల్యాండర్ కూడా ఇదే దశకు చేరింది. చంద్రుడిపై అత్యంత కీలకమైన ప్రయోగాలు నిర్వహించే, డేటాను, ఫోటోలను పంపించే టూల్స్ ల్యాండర్, రోవర్లు ఇప్పుడు స్లీప్ దశకు చేరాయని ఇస్రో ప్రకటించింది. చంద్రుడిపై తిరుగుతున్న ల్యాండర్‌కు ఆదేశాలు ఇవ్వడంతో మరోమారు సేఫ్ ల్యాండింగ్ ప్రక్రియను ఇస్రో శాస్త్రవేతలు పరిశీలించారు. తాజాగా విక్రమ్ ల్యాండర్‌పై ఒక చిన్న ప్రయోగం చేశారు. హాప్ ప్రయోగంలో భాగంగా ల్యాండర్‌కు ఆదేశాలు ఇవ్వగా.. అది దాని ఇంజిన్లను మండించింది. సుమారు 40 సెంటిమీటర్ల వరకు గాల్లోకి లేచి, కొద్ది దూరంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఈ ఎక్స్‌పరిమెంట్ విజయవంతమైన నేపథ్యంలో.. విక్రమ్ జాబిల్లిపై మరోసారి సాఫ్ట్ ల్యాండింగ్ అయ్యిందని ట్విటర్ మాధ్యమంగా ఇస్రో వెల్లడించింది.విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై మరోసారి సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. తన మిషన్‌లో భాగంగా విక్రమ్ ల్యాండర్ నిర్దేశించిన లక్ష్యాలను మించి అద్భుత పనితీరుని ప్రదర్శించింది. ఇది ఇప్పుడు హాప్ ఎక్స్‌పరిమెంట్‌ని విజయవంతంగా పూర్తి చేసింది. మేము ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా విక్రమ్ ల్యాండర్ తన ఇంజిన్లను మండించి.. 40 సెంటిమీటర్ల వరకు గాల్లోకి లేచి, 30 నుంచి 40 సెంటిమీటర్ల దూరంలో సేఫ్‌గా ల్యాండ్ అయ్యిందని అంటూ ఇస్రో సంస్థ ట్వీట్ చేసింది. ఈ ప్రయోగం తర్వాత అన్ని వ్యవస్థలు సక్రమంగా పని చేస్తున్నాయని తెలిపింది. ర్యాంప్, ఛాస్ట్, ఇల్సా పేలోడ్స్‌ని తిరిగి అమర్చబడ్డాయని వెల్లడించింది. ఈ ప్రయోగం హ్యూమన్ మిషన్స్‌కి పనికొస్తుందని ఇస్రో చెప్పుకొచ్చింది. ఈ ట్వీట్‌కి ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ వీడియోని కూడా జత చేసింది. ఇదే సమయంలో మరో ట్వీట్‌లో ఇస్రో కీలక అప్డేట్ ఇచ్చింది. విక్రమ్ ల్యాండర్ నేడు 08:00 గంటలకు స్లీప్ మోడ్‌లోకి వెళ్లనుందని.. అంతకుముందు ఛాస్ట్, రంభఎల్పీ, ఇల్సా పేలోడ్స్ కొత్త ప్రాంతంలో ప్రయోగాలు నిర్వహిస్తాయని.. సేకరించిన డేటాను భూమికి చేరవేస్తాయని తెలిపారు. ప్రస్తుతానికి పేలోడ్స్ స్విచ్ ఆఫ్ చేయబడ్డాయని, ల్యాండర్ రిసీవర్స్ మాత్రం ఆన్‌లోనే ఉంచడం జరిగిందని ఇస్రో పేర్కొంది. సోలార్ పవర్ తగ్గి, బ్యాటరీ అయిపోయాక.. ప్రజ్ఞాన్ రోవర్ పక్కనే ల్యాండర్ నిద్రలోకి జారుకుంటుందన్నారు. సెప్టెంబర్ 22వ తేదీన ఈ రెండూ తిరిగి మేల్కొంటాయని ఆశిస్తున్నామని ఇస్రో ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ ట్వీట్‌కి హాప్ ఎక్స్‌పరిమెంట్‌కి ముందు, ఆ తర్వాత ల్యాండర్ ఇమేజర్1 కెమెరా తీసిన ఫోటోలను జోడించింది.

## స్టాలిన్‌ను బర్తరఫ్ చేయాల్సిందే..

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ సహా హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. అయితే ఉదయనిధి స్టాలిన్‌ను ప్రతిపక్షాలు వెనకేసుకు వచ్చాయి. ప్రతి వ్యక్తికి వాక్ స్వాతంత్ర్యం ఉంటుందని గుర్తు చేశాయి. సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు ఈ వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. రాజస్థాన్‌లో బీజేపీ పరివర్తన్ యాత్ర మూడో విడత ప్రారంభం సందర్భంగా జైసల్మేర్‌లో సోమవారం జరిగిన బహిరంగ సభలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. సనాతన ధర్మాన్ని అవమానించినందుకు ఇండియా ఫ్రంట్ నేతలు క్షమాపణలు చెప్పాలని, లేదంటే దేశం వారిని క్షమించదని రక్షణ మంత్రి అన్నారు. మరోవైపు నాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను అరెస్ట్ చేయాలని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) డిమాండ్ చేసింది. సనాతన ధర్మం సామాజిక న్యాయానికి విరుద్ ధమని ఆరోపించిన ఉదయనిధి స్టాలిన్‌ను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శోభా కరంద్లాజే డిమాండ్ చేశారు. సీఎం స్టాలిన్ కుమారుడు ఇలా మాట్లాడడం బాధగా అనిపించిందన్న ఆమె.. ఉదయనిధిని మంత్రివర్గం నుంచి తప్పించి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నా వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో నేను ఏదైతే చెప్పానో.. దాన్నే మళ్లీ చెప్తున్నా. కులం అనేది నశించాలి. అది ఏ మతంలో ఉన్నా..' అని స్టాలిన్ అన్నారు. ఇండియా కూటమిని చూసి భాజపా భయపడుతోంది. దాన్నుంచి దృష్టి మరల్చడానికే ఇవన్నీ చేస్తోంది. ప్రధాని మోదీ పదే పదే 'కాంగ్రెస్ ముక్త్ భారత్' అంటూ ఉంటారని, అంటే కాంగ్రెస్‌ను చంపేయమని అర్థమా?'' అని ఉదయనిధి స్టాలిన్ ప్రశ్నించారు. తన వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. తనపై ఎలాంటి కేసులు పెట్టినా భయపడబోనన్నారు. మరోవైపు ఉదయ నిధి స్టాలిన్ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం కొనసాగుతోంది. ఉదయనిధి వ్యాఖ్యలపై 'ఇండియా' కూటమి క్షమాపణ చెప్పాలని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ డిమాండ్ చేశారు. ఆయన 'స్టాలిన్' కాదు 'హిట్లర్' అంటూ కర్ణాటక మాజీ సీఎం బసవరాజ్ బొమ్మై విమర్శించారు. ఉదయనిధి వ్యాఖ్యలు వ్యక్తిగత విషయమని కాంగ్రెస్ పేర్కొంది. ఎవరి మనోభావాలూ దెబ్బతీసేలా ఎవరూ వ్యవహరించకూడదంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హితవుపలికారు.

## మూగబోయిన ఆ స్వరం

బెంగళూరు/నెల్లూరు, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): భారత అంతరిక్ష సంస్థ(ఇస్రో).. ఇప్పుడు ఎక్కడా విన్నా ఇస్రో పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే ఇస్రో ప్రాజెక్ట్ లాంచింగ్ సందర్భంగా కౌంట్ డౌన్ చదువుతూ ఒక మహిళ గొంతు వినపడుతుంది. కాగా, ఆ స్వరం మూగబోయింది. ఇస్రో ప్రతీ ప్రాజెక్ట్‌ల్లో కౌంట్ డౌన్ వినిపించే గొంతు ఇక మళ్లీ వినపడదు. కౌంట్ డౌన్ చదివే ఇస్రో శాస్త్రవేత్త వలర్మతి తుదిశ్వాస విడిచారు. వివరాల ప్రకారం.. వరుస విజయాలతో ఎంతో ఆనందంతో ఉన్న ఇస్రో శాస్త్రవేతల బృందంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇస్రో ప్రయోగాలకు కౌంట్ డౌన్ వాయిస్ అందించే శాస్త్రవేత్త వలర్మతి కన్నుమూశారు. గుండెపోటుతో వలర్మతి మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో ఆమె మృతి పట్ల ఇస్రో శాస్త్రవేత్తలు సంతా పం వ్యక్తం చేశారు. అయితే, శాస్త్రవేత్త వలర్మతి.. చంద్రయాన్-3 లాంచ్ సమయంలోనూ ఆమెనే స్వరాన్ని అందించారు. అదే ఆమె వాయిస్ వినిపించిన చివరి మిషన్. ఇస్రోలో ఆమెను వలర్మతి మేడం అని పిలుస్తారు. వలర్మతి మరణం నేపథ్యంలో ప్రముఖులు, ఇస్రో శాస్త్రవేత్తలు సోషల్ మీడియా ద్వారా సంతాపాన్ని తెలుపుతున్నారు.

1959లో తమిళనాడులోని అరియలూర్‌లో జన్మించిన వలార్మతి 1984లో ఇస్రోలో సైంటిస్ట్‌గా చేరారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేరుతో ఏర్పాటు చేసిన పురస్కారాన్ని మొదటిసారిగా 2015లో వాలార్మతి అందుకున్నారు.

## మాఫీ పొందిన రైతులకు బ్యాంకులు రుణాలివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

విలీనం అనే నాలుగు కారణాల వల్ల ఈ సమస్య తలెత్తినట్టు ఆయనకు అధికారులు వివరించారు. చర్చించిన అనంతరం మూడు పరిష్కారమార్గాలు కనుగొన్నారు. ఆధార్ నంబర్ల సాయంతో రైతుబంధు ఖాతాలను గుర్తించి ఆ ఖాతాల్లో రుణమాఫీ డబ్బు వేయడం, దీనివల్ల సుమారు మరో లక్షమందికి రుణమాఫీ డబ్బు అందుతుంది. ఎన్పీసీఐ సాయంతో బ్యాంకులు రైతుల బ్యాంకు ఖాతాలు సేకరించి ప్రభుత్వానికి అందజేయాలి. వారికి ఆర్థికశాఖ నిధులు విడుదల చేస్తుంది. ఇలా దాదాపు 50 వేల మందికి మూడు రోజుల్లోగా డబ్బు వేయాలని నిర్ణయించారు. మిగతా 16 వేల మందికి సంబంధించి కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో వివరాలు పరిశీలిస్తారు. ఆ సమాచారం ఆధారంగా రుణమాఫీ పూర్తి చేస్తారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు.

### రుణమాఫీ సమస్యల పరిష్కారానికి రాష్ట్రస్థాయి గ్రీవెన్స్‌సెల్

రుణమాఫీ సమస్యల పరిష్కారానికి బ్యాంకులు రాష్ట్రస్థాయిలో గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు చేయాలి.. ఒక అధికారిని నియమించి, వారి ఫోన్నంబర్, ఈ మెయిల్ ఐడీని ప్రజలకు తెలియజేయాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. రైతులు ముందుగా బ్యాంకుస్థాయిలో సంప్రదిస్తారు..అక్కడ పరిష్కారం కాకపోతే రాష్ట్రస్థాయి అధికారిని సంప్రదించి, సమస్యను చెప్పుకొనేలా ఏర్పాటు చేయాలన్నారు. ఇదే తరహాలో వ్యవసాయశాఖ తరఫున జిల్లాకు ఒక నోడల్ ఆఫీసర్ను నియమిస్తామన్నారు.

### కొత్త రుణాలు మంజూరు చేయాలి

రుణమాఫీ పొందిన రైతులందరికీ బ్యాంకులు కొత్త రుణాలు మంజూరు చేయాలని మంత్రి హరీశ్‌రావు అన్నారు. పురోగతిపై బ్యాంకుల వారీగా ఎప్పటికప్పుడు సమీక్షలు జరపాలని చెప్పారు. రుణమాఫీ పొందినవారిలో ఇప్పటి వరకు 35 శాతం మందికి మాత్రమే కొత్త రుణాలు మంజూరైనట్టు గణాంకాలు చెబుతున్నాయన్నారు. ఈ నెలాఖరు నాటికి మొత్తం 18.79 లక్షల మంది రైతులకు పంట రుణాలు రెన్యూవల్ పూర్తి కావాలన్నారు.

ప్రభుత్వం మాఫీ చేసిన రూ.9,654 కోట్ల మేర తిరిగి కొత్త లోన్ల రూపంలో రైతులకు చేరాలన్నారు. కొత్త రుణాలపై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రుణమాఫీ, పంట రుణాల రెన్యూవ్వ ఈ నెలాఖరులో మరోసారి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం ఆయా జిల్లాల్లో రుణమాఫీ అంశంపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పలు ఆదేశాలు జారీ చేశారు. రుణమాఫీ సంబంధిత అన్ని సమస్యలు పరిష్కరించి రైతులకు రుణాలు అందేలా చూడాలని మంత్రి ఆదేశించారు.

## యాదాద్రికి ధీటుగా వల్మిడి

జనగామ, సెప్టెంబర్ 4, మనం ప్రతినిధి : యాద్రాద్రి కి దీటుగా ఆలయాల అభివృద్ధి కోసం పట్టు విడవని విక్రమార్కుడిలాగా మంత్రి దయాకర్ రావు పనిచేస్తున్నాడని ఆర్థిక వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కొనియాడారు.సోమవారం పాలకుర్తి మండలం వల్మీడి గుట్టపై నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములచే శ్రీ సీతారామాంజనేయ విగ్రహాల ప్రతిష్టాపన మెత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఎర్రబెల్లి దయాకర్ రావు నేతత్వంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగిన సీతారాముల విగ్రహాల పునః ప్రతిష్టాపన దేవాలయ పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి త్రిదండి చిన్న జీయార్ స్వామి, రాష్ట్ర మంత్రులు టి.హరీష్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్ లు హాజరయ్యారు. వారిని అత్యంత వైభవంగా అర్చకుల వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆహ్వానించారు. ముందుగా త్రిదండి చిన్న జీయార్ కొత్తగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో వేదమంత్రోచ్చరణల నడుమ సీతారాముల విగ్రహాన్ని ప్రతిష్ట చేశారు. అనంతరం ఆలయ సన్నిధిలో ఇతర విగ్రహాలను, ఆలయ గోపురం పై కలశాన్ని చిన్నజీయర్ స్వామి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పురాతన దేవాలయాల అభివద్ధి తో పాటుగ నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలకు అత్యంత నిధులు మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. దేవాలయాలలో మౌలిక వసతుల కల్పన భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాటుకు ప్రభుత్వం తగిన కషి చేస్తోందన్నారు. దేవాలయాల నిర్మాణమే కాకుండా జీర్ణదశలో వున్నా దేవాలయాలకు ధూపదీప నైవేద్యం కింద ఇప్పటికే ఏడూ వేల దేవాలయాలకు నిధులు చెల్లిస్తున్నామన్నారు. గతంలో ధూపదీపాల కింద ఆరు వేల ఉండేదని దానిని 10 వేలకు పెంచారని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలయాల నిర్మాణం చేస్తూ ప్రజల్లో భక్తిభావాన్ని పెంచుతున్నారన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన ఈ పదేండ్లలో రాష్ట్రంలో ఎటువంటి కరువు కాటకాలు రాలేదని ఆ దేవుడి ఆశీస్సులు కప రాష్ట్రం , రాష్ట్ర ప్రజల పై ఉందన్నారు. మునుల గుట్ట పై రామానుజ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చిన్న జీయార్ స్వామి కోరగా మునుల గుట్ట పై నిర్మాణం చేపట్టి సీతారామచంద్ర స్వామి కొండ నుంచి మునులు గుట్టను కలుపుతూ వేలాడే వంతెన నిర్మాణం చేపడతామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఆధ్వర్యంలో పాలకుర్తి అభివద్ధి పథంలో దూసుకుపోతోందని పాలకుర్తి నియోజకవర్గ అభివద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా కషి చేస్తున్నారని కొనియాడారు. అంతేకాకుండా దేశ స్థాయిలో అనేక అవార్డ్స్ తీసుకున్న ఘనత ఆయనకే దక్కుతుందని అత్యధిక అవార్డులు తెచ్చుకున్న మంత్రిత్వశాఖ ఆయనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు అధికారులు భక్తులు నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .

## బీజేపీలో దరఖాస్తుల వెల్లువ!

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): రాష్ట్ర బీజేపీలో ఎన్నికల సందడి నెలకొంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఆసక్తి ఉన్నవారు మొదటిరోజే ఏకంగా 182 దరఖాస్తులు సమర్పి చారు. ఐతే కొందరు ఒకటికి మించి స్థానాలకు తమ దరఖాస్తులను సమర్పి చడంతో... వాస్తవానికి 63 నియోజకవర్గాలకే అభ్యర్థులు అప్లికేషన్లు ఇచ్చినట్లు భావించాల్సి ఉంటుందని పార్టీవర్గాలు చెబుతున్నాయి. దర ఖాస్తుల స్వీకరణ నిమిత్తం మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి, పార్టీనేతలు సుభాష్చందర్జీ, మల్లేశం గౌడ్లతో రాష్ట్ర పార్టీ కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. 4 చోట్ల పోటీకి దరఖాస్తు చేసిన శ్రీవాణి: సికింద్రాబాద్ నుంచి పోటీకి రవిప్రసాద్‌గౌడ్ మొదటగా ఈ కమిటీకి దరఖాస్తు సమర్పించారు. భద్రాచలం స్థానం నుంచి మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, వేములవాడ సీటుకు కరీంనగర్ మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమ అప్లికేషన్ పెట్టుకున్నారు. సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఏకంగా నాలుగు చోట్ల పోటీకి దరఖాస్తు చేసుకున్నారు. మహేశ్వరం, ఎల్బీనగర్, సనత్నగర్, ముషీరాబాద్ నియోజకవర్గాల నుంచి పోటీకి అవకాశమివ్వాలంటూ వేర్వేరు దరఖాస్తులు సమర్పించారు. ఎల్బీనగర్ అసెంబ్లీ టికెట్ కోసం సామా రంగారెడ్డి దరఖాస్తు చేశారు.

కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సోమవారం ఎన్నికల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. అప్లికేషన్ ఇచ్చి న వారు మీడియాతో మాట్లాడకుండా నేరుగా నియోజకవర్గం వెళ్లి పనిచేసుకోవాలని ఆయన సూచించారు. మీడియా ముందు హంగామా చేసే వారి దరఖాస్తులు పక్కన పెట్టాలని పార్టీనాయకులను ఆయన ఆదేశించారు. ఇదిలా ఉంటే... ఈ నెల 10వ తేదీ వరకు ఆశావాహుల నుంచి బీజేపీ దరఖాస్తులను స్వీకరించనుంది. ఇది ముగిశాక మూడు స్థాయిల్లో అంటే జిల్లా, రాష్ట్ర, జాతీయపార్టీ స్థాయిలలో వడపోత కార్యక్రమం నిర్వహిస్తారని పార్టీ నేతల సమాచారం.

### 25 స్థానాలకు ఒక్కో అభ్యర్థితోనే తొలిజాబితా

పార్టీ ముఖ్యనేతలు, కచ్చి తంగా గెలిచే అవకాశాలున్న వారిని దాదాపు 25 స్థానాల వరకు కేవలం ఒక్కో అభ్యర్థితోనే తొలిజాబితా సిద్ధం చేసే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. మిగతా స్థానాల్లో ఒక్కో సీటుకు ముగ్గురు లేదా నలుగురు చొప్పున ప్రతిపాదిత పేర్లతో రఫ్ జాబితా సిద్ధం చేసి రాష్ట్రపార్టీ నుంచి పార్లమెంటరీ బోర్డుకు సమర్పిచవచ్చునని సమాచారం.

ఇప్పటికే అధికార బీఆర్ఎస్ 113మంది అభ్యర్థులను ప్రకటించడంతో ఎక్కడికక్కడ నేతలంతా అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్పార్టీ సైతం పోటీచేసేందుకు ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఈ నేపథ్యంలో బీజేపీలోనూ ఎన్నికల్లో పోటీకి దరఖాస్తుల ప్రక్రియ మొదటిరోజే వేగం పుంజుకుంది. రాబోయే ఆరు రోజుల్లో (ఈ నెల 10 వరకు) భారీగానే దరఖాస్తులు అందుతాయని పార్టీనాయకులు అంచనా వేస్తున్నారు.

## గోదావరిలో మళ్లీ జలకళ!

హైదరాబాద్/కాళేశ్వరం, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వానలతో గోదావరి నది మళ్లీ జలకళ సంతరించుకుంది. ఎగువన శ్రీరాంసాగర్ నుంచి నది పొడవునా ప్రవాహాలు పెరిగాయి. సోమవారం రాత్రికి ఎగువన శ్రీరాంసాగర్లోకి 50 వేల క్యూసెక్కుల వరద చేరుతుండగా.. 16 గేట్లు ఎత్తి సుమారు అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పూర్తిస్థాయిలో 90 టీఎంసీలకు చేరింది. ఇక కడెం ప్రాజెక్టుకు వరద 36,560 క్యూసెక్కులకు పెరిగింది. నాలుగు గేట్లను ఎత్తి 56,429 క్యూస్కెకుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 7.6 టీఎంసీలుకాగా.. ప్రస్తుతం 6.5 టీఎంసీలు నిల్వ ఉంది. ఇక ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి 35,300 క్యూసెక్కుల వరద చేరుతుండగా.. 46,221 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కాళేశ్వరంలో అంతర్భాగమైన మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజీ నుంచి 1,66,970 క్యూసెక్కులు, తుపాకులగూడెం వద్ద ఉన్న సమ్మక్క బ్యారేజీ నుంచి 1,32,480 క్యూసెక్కులు, దుమ్ముగూడెం వద్ద సీతమ్మసాగర్ బ్యారేజీ నుంచి 81,108 క్యూసెక్కులను వదులుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్పూర్ మండలంలోని అన్నారం సరస్వతి బ్యారేజీకి సోమవారం రాత్రి గోదావరి ఎగువనుంచి వరద పోటెత్తడంతో 66 గేట్లకు 45 గేట్లు ఎత్తారు. లక్ష క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తుండగా ఇంజనీరింగ్ అధికారులు గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేశారు. ఆ నీరంతా కాళేశ్వరం వైపు తరలివస్తోంది. బేసిన్ పరిధిలో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రానికి గోదావరిలో వరద మరింతగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## పార్లమెంట్ సమావేశాలపై కాంగ్రెస్ స్ట్రాటజీ

(మొదటిపేజీ తరువాయి)

స్థాయిలో ఉభయ సభలు వేర్వేరుగా ఐదు రోజుల పాటు సమావేశం కానుండటం ఇదే ప్రథమం. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కీలకమైన బిల్లులు ప్రవేశపెట్టవచ్చనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. జమిలి ఎన్నికల బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చే అవకాశం ఉందని వినిపిస్తుండగా, ఈ రెండూ రాజ్యాంగ సవరణ బిల్లులు కావడంతో ఉభయసభల్లో మూడింట రెండు వంతుల మంది సభ్యుల మద్దతు అవసరమవుతుంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎలాంటి వ్యూహం అనుసరించాలనే అంశాలపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. సెప్టెంబర్ 18 నుంచి 22వ తేదీ వరకు ఐదు రోజులపాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. పార్టీ స్ట్రాటజీ ఎలా ఉండాలి అదే దానిపై చర్చించబోతోంది కాంగ్రెస్ పార్టీ. ఇందు కోసం.. పార్టీ పార్లమెంటరీ వ్యూహ కమిటీతో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ సమావేశం కానున్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు పార్లమెంటరీ స్ట్రాటజీ టీమ్‌తో భేటీ అవుతారు. పార్లమెంట్ స్పెషల్ సెషన్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై.. పార్టీ పార్లమెంటరీ వ్యూహ కమిటీతో చర్చిస్తారు. ఇక, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా.. ఇండియా కూటమి నేతలతో భేటీ కానున్నారు. ఇటీవల ఇండియా కూటమిలోని పలు పార్టీలు ఫ్లోర్ లీడర్లను నియమించాయి. వీరితో ఖర్గే సమావేశం కానున్నారు. రాత్రి 7గంటలకు ఖర్గే ఇంట్లో పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పార్టీ స్ట్రాటజీపై కీలక చర్చలు జరపనున్నారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఏ విధానం తీసుకోవాలని అనే దానిపై ఒక నిర్ణయానికి రానున్నారు. వన్ నేషన్‌వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసింది కేంద్రం. దీంతో జమిలి ఎన్నికలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సిద్ధమవుతోందన్న వార్తలు వినిపిస్తున్నాయి. అందుకే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను కూడా నిర్వహిస్తున్నారని సమాచారం. దీంతో కాంగ్రెస్ పార్టీ అలర్ట్ అయ్యింది. సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గేలు... సమావేశాలు ఏర్పాటు చేసి... పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలు, పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తాల్సిన అంశాలపై చర్చించ బోతున్నారు. జమిలి ఎన్నికలపై కమిటీ ఏర్పాటుపై కూడా వీరి సమా వేశాల్లో చర్చకు రానుంది. ఇండియా కూటమిలోని ప్రతిపక్ష పార్టీలు ముంబై సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. 2024లో జరగబోయే లోక్‌సభ ఎన్నికలలో ఉమ్మడిగా పోటీ చేయాలని తీర్మానం చేసుకున్నాయి. దీంతో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నుంచే.. ఎన్డీయేపై కలిసికట్టుగా పోరాడాలని భావిస్తున్నాయి ప్రతిపక్ష పార్టీలు. ప్రజా సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఐక్యంగా నిలదీయాలని కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ప్రభుత్వం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 10కి పైగా ముఖ్యమైన బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఆ పార్గీ వర్గాలు చెప్తున్నాయి. మరోవైపు బీజేపీ తీరును ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి.

### 16మందితో కాంగ్రెస్ ఎన్నికల కమిటీ..

ఢిల్లీ: త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ కాంగ్రెస్ పార్టీ మరో కీలక కమిటీని ప్రకటించింది. ఇటీవల 84మందితో సీడబ్ల్యూసీని ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం తాజాగా పార్టీ ఎన్నికల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో మొత్తం 16 మంది ఉండగా.. తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డికి చోటు కల్పించారు. ఈ కమిటీని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏర్పాటు చేసినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సోమవారం రాత్రి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

**కమిటీలో సభ్యులు వీళ్లే..**

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సారథ్యంలో ఏర్పాటైన ఈ కీలక కమిటీలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అంబికా సోనీ, అధీర్ రంజన్ చౌధురి, సల్మాన్ ఖుర్షిద్, మధుసూదన్ మిస్త్రీ, ఎన్. ఉత్తమ్కుమార్ రెడ్డి, టీఎస్ సింగ్ దేవ్, కేజే జార్జ్, ప్రీతమ్ సింగ్, మహమ్మద్ జావేద్, అమీ యజానిక్, పీఎల్ పునియా, ఓంకార్ మార్కమ్, కేసీ వేణుగోపాల్ సభ్యులుగా ఉన్నారు.

## టార్గెట్.. తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక ఆహ్వానితులు హాజరుకానున్నారు. 17వ తేదీన ఉదయం విస్తృత స్థాయి వర్కింగ్ కమిటీ సమావేశం, సాయంత్రం హైదరాబాద్‌కు సమీపంలో మెగా ర్యాలీ నిర్వహించ నున్నారు. భారీ ర్యాలీకి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ అగ్ర నేతలు పాల్గొంటారు. ఈ మెగా ర్యాలీతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టనున్నది. మెగా ర్యాలీలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు 5 గ్యారెంటీ హామీలను ప్రకటించ నున్నది. మెగా ర్యాలీ అనంతరం... అదే రోజు సాయంత్రం 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అగ్రనాయకులు బస చేస్తారు. సెప్టెంబర్ 18న ఆయా నియోజకవర్గాల్లో పార్టీ కార్యక్రమాల్లో నేతలు పాల్గొంటారు. పార్టీ విధి విధానాలపై కార్యకర్తలకు దిశానిర్ధేశర చేస్తారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీని వైఎస్ షర్మిలారెడ్డి కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. తన పార్టీని షర్మిల కాంగ్రెస్‌లో విలీనం చేయడంపై సోనియా, రాహుల్‌లతో చర్చించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎంతో సాయం చేసిందని.. షర్మిల సరైన నిర్ణయం తీసుకుంటారని కేసీ వేణుగోపాల్ చెప్పారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసేందుకు షర్మిల కూడా కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తే బాగుంటుందని తన అభిప్రాయం తెలిపారు. ఏపీ రాజకీయాలపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. కాగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారో లేదో తెలీదని కేసీ వేణుగోపాల్ అన్నారు. సీడబ్ల్యూసీ సమావేశాలను తొలిసారి హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ఈమేరకు టీపీసీసీ వేదికను ఖరారు చేసింది.తాజ్ కృష్ణాలో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. పరేడ్ గ్రౌండ్‌లో టీకాంగ్రెస్ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నది. ఈ సందర్భంగా సోమవారం నాడు గాంధీభవన్‌లో మీడియాతో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 6వ తేదీన హైదరాబాద్‌కు కేసీ వేణుగోపాల్ వస్తారు. సీడబ్ల్యూసీ సమావేశాలు ఎక్కడ పెట్టాలి, బహిరంగ సభ ఎక్కడ పెట్టాలో కేసీ వేణుగోపాల్ డిసైడ్ చేస్తారు. సీడబ్ల్యూసీ సమావేశానికి తాజ్ కృష్ణా హోటల్, సభ కోసం పరేడ్ గ్రౌండ్ పరిశీలించాం. బోయినపల్లిలో రాజీవ్‌గాంధీ నాలెడ్జ్ సెంటర్‌కు శంకుస్థాపన చేస్తారని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## సమాజంలో గురువుల పాత్ర వెలకట్టలేనిది

(మొదటిపేజీ తరువాయి)

విద్యతో పాటు, ఉపాధ్యాయుల, విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధికి సమర్థమైన కార్యాచరణ అమలు చేస్తోందని చెప్పారు. గురుకుల విద్యలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. నాణ్యమైన విద్య అందిస్తూ రేపటి తరాన్ని తీర్చిదిద్దడంలో ముందంజలో ఉందని, గుణాత్మక విద్యనందిస్తూ సత్ఫలితాలను ఇస్తోందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు చదువులు, క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చాటుతున్నారని కితాబిచ్చారు.

## మేరా మాటి.. మేరా దేశ్

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): దేశవ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం 'మేరీ మాటీ మేరా దేశ్:' కార్యక్రమం కొనసాగిస్తుందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 75 సంవత్సరాల 'ఆజాద్ కీ అమృత్ మహోత్సవం' సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టారన్నారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ ఈ మట్టి సేకరణ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం కోసం పోరాడిన మహా నేతల ఇళ్లకు వెళ్లి మట్టిని సేకరించాలన్నారు. అక్టోబర్ 31వ తేదీన సర్దార్ వల్లభాభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం ముగుస్తుందని చెప్పారు. కర్తవ్యపథ్‌లో ప్రధాని మోదీ స్వయంగా ఈ కళాశాలను స్వీకరిస్తారని తెలిపారు. ఈ మట్టితోనే ఢిల్లీలో అమరవీరుల స్మారక స్థూపాన్ని నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణలో రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామం కావాలని కిషన్‌రెడ్డి పిలుపు నిచ్చారు.

## యువతకు అండగా నిలుస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే

- మల్లుపల్లి యువతకు లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేత



మిరుదొడ్డి, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : దుబ్బాక నియోజకవర్గ యువకులకు ఎమ్మెల్యే రఘునందన్‌రావు అండగా నిలుస్తున్నారని మల్లుపల్లి ఉప సర్పంచ్, బీజేపి జిల్లా నాయకులు కనకరాజు అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో 30 మంది యువకులకు లెర్నింగ్ లైసెన్స్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతీ యువకులకు లైసెన్స్ అందించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఇందుకు అపూర్వ స్పందన లభించిందన్నారు. ఈ క్యాక్రమంలో బీజేపి నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, శ్రీనివాస్, మహిపాల్, దయాకర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి అప్పగించిన ఎస్ఐ నరేష్



మిరుదొడ్డి, సెప్టెంబర్ 04, మనం న్యూస్: సిఈఐఆర్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను అందించినట్లు మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన తీపిరెడ్డి రాజు అల్వాల వద్ద మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. సిఈఐఆర్ ద్వారా పరిశీలించి ఫోన్‌ను బాధితుడు రాజుకు అందించడం జరిగిందన్నారు.

## లక్ష పైచిలుకు మెజార్టీతో గెలవనున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి

- వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాల డిపాజిట్‌లు గల్లంతే
- ఎంపిటిసి - 1 సుతారి నర్సింలు



మిరుదొడ్డి, సెప్టెంబర్ 04, మనం న్యూస్: రానున్న ఎన్నికల్లో దుబ్బాకలో లక్ష మెజార్టీపై చిలుకుతో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ఎంపిటిసి - 1 సుతారి నర్సింలు అన్నారు. సోమవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపి పార్టీలకు డిపాజిట్‌లు గల్లంతవ్వడం ఖాయమన్నారు. కేవలం వారి పార్టీల ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రజల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్, బీజేపి నాయకులు రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం విమర్శలు మానుకొని ప్రజలకు సేవ చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో దుబ్బాక తెరాస ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని లక్ష మెజార్టీపై చిలుకుతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కొండపాక, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : కుకునూరుపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించినట్లు ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ తెలిపారు. సోమవారం రోజున గ్రామానికి చెందిన రజితకు రూ. 60 వేలు, రామవ్వకు రూ. 30 వేలు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరు అయినట్లు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరంలాంటిదని, వారికి ఆపదలో ఎంతగానో ఆదుకుంటుందన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. సోమవారం సిద్దిపేట సమీకృత కలెక్టరేట కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అందిన ఫిర్యాదులను జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, ఆసరా పింఛన్లు మొత్తం 15 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మా స్థలం మాకే కేటాయించాలి

- కొమురవెల్లి గౌడ సంఘం నాయకుల డిమాండ్
- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత





కొమురవెల్లి, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద గత ఎనిమిది సంవత్సరాల క్రితం కొమురవెల్లి గ్రామ సర్వే నెంబర్ 223/11లో కేటాయించిన 10 గుంటల ఖాళీ స్థలాన్ని కొంతమంది రాజకీయ కుట్రలతో గౌడ సంఘం నిత్యాన్నదాన సత్రం, ఖాళీ స్థలాన్ని అడ్డుకునే విధంగా చూస్తున్నారన్నారు. అట్టి స్థలాన్ని తమకే కేటాయించాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని, ఈ విషయమై స్పందించి ఎంఆర్ఓ, ఆర్డీఓలకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా గౌడ సంఘానికి కేటాయించిన సర్వే నెంబర్ 223/11లో ఖాళీ స్థలాన్ని నిత్యాన్నదాన సత్రం నిర్మించుకునే విధంగా గౌడ సంఘానికి కేటాయించాలని కోరుతూ సోమవారం మండల గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అదేవిధంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. అనంతరం కొమురవెల్లి మండల గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ మల్లన్న ఆలయ ప్రాంగణంలో గౌడ సంఘం నిత్యాన్నదాన సత్రం నిర్మించుకునే విధంగా చూడాలని గత ఎనిమిది సంవత్సరాల నుండి ఆ స్థలంలో మేము భూమి పూజ చేసుకొని, అక్కడ నీటి వసతికై బోరు కూడా వేయించి గతంలోనే సుమారు రూ. 2 లక్షలు ఖర్చు చేశామన్నారు. తమ పది గుంటల ఖాళీ స్థలాన్ని కొంతమంది రాజకీయ నాయకులు వేరే సంఘాలకు కేటాయించే విధంగా ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కుట్ర రాజకీయాలు మానుకొని మా గౌడ సంఘానికి స్థలం కేటాయించే విధంగా చూడాలని కోరుతున్నామన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మంత్రి హరీస్‌రావుకు గతంలో వినతిపత్రం అందించామన్నారు. రాష్ట్రంలో ఎంతగానో పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్ర శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానానికి ఎంతో సుదూర ప్రాంతాల నుండి భక్తులు వస్తూ వెళ్తుంటారు. దేవాలయం వద్ద ఉన్న అద్దె గదులు డోనర్స్‌లు నిర్మించినవే కాబట్టి దేవస్థానం గదులు దొరకాలంటే ఎంతో ఇబ్బందులు పడుతున్నారు భక్తులు. కాబట్టి గౌడ సోదరులకు సేవ చేసే విధంగా ఉంటుందని గౌడ సంఘం నిత్యాన్నదాన సత్రం నిర్మించుకోవడానికి మేము ఎంతో పోరాడుతున్నామని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమలను గుర్తించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు మెరుగు కృష్ణ గౌడ్, ముత్యం నర్సింలు గౌడ్, సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్, మండల గౌడ సంఘం ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్, కోశాధికారి బుడిగె గురువయ్య గౌడ్, బుడుగు శ్రీను గౌడ్, మెరుగు బాలరాజు గౌడ్, ముత్యం పర్శరాములు గౌడ్, కొయ్యడ నరేష్ గౌడ్, ముత్యం విజయ్, కనకయ్య, ఐలయ్య, ఎల్లయ్య, శ్రీను పాల్గొన్నారు.


## ఇండియా కూటమిని చూస్తే మోదీకి వణుకు

- ఓట్లు దండుకునేందుకు బీజేపి జమిలి ఎన్నికల పేరిట మోసం
- టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం



సిద్ధిపేట అర్బన్, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : ఇండియా కూటమిని చూస్తే ప్రధాని నరేంద్ర మోదీకి వణుకు పుట్టిందని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం అన్నారు. సోమవారం సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల పట్ల ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు అన్ని పార్టీలతో కూటమిగా ఇండియా ఏర్పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందనే సంకేతాలు రావడంతోనే ఒకేదేశం, ఒకేసారి ఎన్నికల పేరిట జమిలి అంటూ బీజేపి ముందుకు వస్తుందన్నారు. జమిలి ఎన్నికలు నిర్వహించాలనుకుంటే రెండోసారి అధికారంలోకి వచ్చినపుడు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. జమిలి ఎన్నికల కమిటీలో బీజేపికి అనుకూలమైన వారికే చోటు ఇచ్చారని, ఇతర పార్టీలను ఆహ్వానించలేదన్నారు. అలాంటి ఎన్నికలు రావడం కష్టమేనన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, దేశ అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని, బంగారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని నిరూపిస్తామన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా నాయకులు, కార్యకర్తలు అన్నివిధాలుగా సమాయత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్, రమేష్, గయజుద్దీన్, గ్యాదరి మధు, రాశద్, రఘుపతి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి :అదనపు కలెక్టర్



సూర్యాపేట, సెప్టెంబర్ 04. మనం ప్రతినిధి: జిల్లా నలుమూలల నుండి తమ సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటు చేసే ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి వచ్చే ధరఖాస్తులను త్వరితగతిన పరిష్క రించాలని అధనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వివిధ సమస్యలపై తమకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజలు ఆర్జీలను అందజేస్తారని, దీనిని అర్హతమేరకు పరిశీలించి పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. అలాగే జిలాలో సంపద వనాలపై ఎంపిడిఓలతో ఇరిగేషన్ ల్యాండ్స్ నందు బ్లాకుల వారిగా సమీక్షించారు. మండలాల వారిగా పూర్తి అయినవి, అలాగే ఇంకా ఎన్ని బ్లాకులలో మొక్కలను నాటాలో అడిగి తెలుసుకున్నారు. ప్లాంటేషన్ పూర్తైన చోట ఫినిషింగ్ ఏర్పాటు చెయ్యని వాటి మొక్కల వివరాలు అందించాలని తెలిపారు. మొక్కలు తక్కువ ఉన్న చోట అటవిశాఖ నుండి తీసుకుని అన్ని చోట్ల నాటాలని, దీంతో పాటుగా నేడు నిర్వహించే గురుపుజోత్సవం ఉదయం 8 గంటలకు కార్యక్రమం ఉన్నందున అధికారులు సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాల్గొంటారని అన్నారు. అనంతరం అన్ని శాఖల వారిగా కలెక్టర్‌తో కలిసి అభివృద్ధి సంక్షేమ పథకాల పై సమీక్షసమావేశం నిర్వహించనున్నట్లు, ఆయా శాఖల అధికారులు పూర్తిస్థాయిలో నివేధికతో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ నుండి అందించే గొర్రెల యూనిట్లు, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా దళిత బంధు పథకంపై సమీక్షించారు. బీసి సంక్షేమం ద్వారా కుల చేతి వృత్తుల వారికి ఇప్పటివరకు అందించిన రూ. లక్ష ఆర్థిక సాయం కోదాడ, హుజుర్‌నగర్‌లకు సంబంధించి వివారలను వెబ్ సైట్లో నమోదు చేయాలని, దీంతో పాటు తుంగతుర్తి, సూర్యాపేటలోని లబ్ధిదారుల వివరాలు కూడా డాటా ఎంట్రీతో నమోదు చేయాలని సూచించారు. గ్రీవెన్స్‌డే సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి 20, ఇతర శాఖల 5 ధరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పిడి కిరణ్, ఏడిఏ రామారావునాయక్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ వెంకటేశ్, డిపిఓ యాదయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- వైద్యాధికారులకు కలెక్టర్ గౌతమ్ ఆదేశం



ఖమ్మం, సెప్టెంబర్ 04, (మనం బ్యూరో) : వర్షాల దృష్ట్యా డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో డెంగ్యూ నియంత్రణపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు ప్రధానమని, తదనుగుణంగా జిల్లాలో డెంగ్యూ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. గతంలో నమోదైన కేసులపై సమీక్షించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లాలో గత రెండు మూడు సంవత్సరాలుగా కేసులు అధికంగా నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టాలని, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు జిల్లాలో 101 పాజిటివ్ కేసులు నమోదైనట్లు ఆయన తెలిపారు. రోజుకు కనీసం 300 పరీక్షలు చేపట్టాలని, గుర్తించిన పాజిటివ్ కేసులకు మెరుగైన వైద్యం అందించి, వ్యాప్తి చెందకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. పాఠశాలల్లో పిల్లలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి, డెంగ్యూ పట్ల చైతన్యం తేవాలన్నారు. ప్రధానంగా నీటి నిల్వలు లేకుండా చూడడం ద్వారా డెంగ్యూ ను పూర్తిగా అరికట్టవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని, మున్సిపాలిటీ పరిధిలో కార్పొరేటర్లు, పంచాయతీ పరిధిలో సర్పంచులు, వార్డ్ మెంబర్‌లను భాగస్వాములు చేయాలని అన్నారు. ప్రతి ఆదివారం ఇంటితోపాటు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, డ్రై డే చేపట్టేలా చైతన్య పరచాలని కలెక్టర్ అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లా కలెక్టరేట్ నుండి గ్రామ స్థాయి కార్యాలయం వరకు గురువారం డ్రైడే తప్పనిసరిగా చేపట్టాలని ఆయన అన్నారు. గ్రామాలలో నీటి నిల్వలను తొలగించాలని, నీటి నిల్వలలో ఆయిల్ బాల్స్, గంబూషియ చేప పిల్లలను వదలాలని, యాంటీ లార్వా స్ప్రేయింగ్, ఫాగింగ్ పనులు ముమ్మరంగా జరగాలని, పారిశుద్ధ్య పనులు, మురుగు కాలువల పూడికతీత పనులు నిరంతరాయంగా కొనసాగాలని ఆయన తెలిపారు. నీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు క్లోరినేషన్ చేయాలని, దీనికి లాగ్ బుక్ నిర్వహించాలని ఆయన అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారు వర్కర్లు, హాస్టల్ కుక్ లకు, రెస్టారెంట్లు, వీధివ్యాపారుల్లో భోజనం, తినుబండారాలు తయారు, సహాయకులు, వడ్డించే వారికి టైఫాయిడ్ పరీక్షలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, ఏ.ఎన్.ఎంలు సమన్వయంతో సబ్ సెంటర్ల ద్వారా పారిశుధ్య ఆరోగ్య పరిరక్షణ చర్యలు పటిష్టంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ పకడ్బందీగా చేపట్టాలని, పాఠశాలలు, కార్యాలయాల్లో ప్రతిఒక్కరికీ అందేలా పటిష్ట కార్యాచరణ చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ అప్పారావు, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, డిసిహెచ్ఎస్ రాజశేఖర్, ప్రాజెక్ట్ అధికారి డా. సైదులు, సత్తుపల్లి మునిసిపల్ కమీషనర్ సుజాత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరల అదుపులో కేంద్రం విఫలం

- సిపియం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



కొండపాక, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : నిత్యావసర ధరలు అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ సిపియం ఆధ్వర్యంలో కొండపాక మండలం వెలికట్టలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సిపియం కొండపాక మండల కార్యదర్శి ఆముదాల బాలనర్సయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. నిత్యావసర ధరలు అదుపులో లేకుండా మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారిందన్నారు. పెంచిన ధరలను తగ్గించాలని, ప్రైవేటీకరణను నిలిపివేయాలని, విద్యా, వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలతో సామాన్య ప్రజానీకం తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. కానీ కార్పోరేట్ శక్తులకు మాత్రం ఎలాంటి కృష్టనష్టాలు లేకుండా వారికి అనుకూలంగా కేంద్రం వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన వైఖరి మార్చుకొని సామాన్య ప్రజానీకం సంక్షేమానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి కుటుంబానికి నాయకుల పరామర్శ

కొండపాక, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి తల్లి లక్ష్మి దశదినకర్మ సోమవారం కొండ పాకలో జరగడంతో పలువురు నాయకులు, కార్యకర్తలు డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని పరామర్శించారు. వారి కుటుంబా నికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు లక్ష్మిచిత్రపటానికిపూలమాలలు.వేసినివాళులర్పించారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా సరఫరా చేస్తాం



ఆత్మకూర్ ఎస్, సెప్టెంబర్ 04, మనం న్యూస్: రైతులకు యూరియాను ఏలాంటి కొరత లేకుండా ఎప్పటికప్పుడు సరఫరా చేస్తామని డీఏఓ రామారావు నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నెమ్మికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంటలకు అవసరమైన ఎరువులను సహకార సంఘాల ద్వారా అన్నదాతలకు అందజేయడం జరుగుతుందని నెమ్మికల్ గ్రామ సహకార సంఘంలో 444 బస్తాల యూరియాను రైతులకు ఇవ్వడం జరిగిందని, ఎన్‌డి సిఎంఎస్ పాత సూర్యాపేట నందు 296 బస్తాల యూరియ కూడా రైతులకు అందజేశామని, ఏపూర్‌లో 333 బస్తాలను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. అన్నదాతలకు ఏలాంటి కొరతరాకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని, రైతులు బయోమెట్రిక్ ద్వారా యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఓ దివ్య, సహాకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌డేకి 7 ఫిర్యాదులు



సూర్యాపేట, సెప్టెంబర్ 04, మనం ప్రతినిధి: ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 7 పిర్యాధులు అందినట్లు ఎస్పీ రాజేం ద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పిర్యాధుదారుల నుండి ఆర్జీలను స్వీక రించి మాట్లాడారు. ఆర్జీ దారుల నుండి స్వీకరించిన ధరఖా స్తులను త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. బాధితులకు అండగా ఉండి భరోసా కల్పించాలని సూచించారు.

# అటెండెన్స్ యాప్ ద్వారానే ప్రభుత్వ ఉద్యోగులందరికీ జీతాలు

- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి







వికారాబాద్, సెప్టెంబర్ 04, మనం ప్రతినిధి : అటెండెన్స్ యాప్ ద్వారానే ప్రభుత్వ ఉద్యోగులందరికీ జీతాలు చెల్లించబడతాయని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వాయించరాదని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణికి ముందు జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులందరూ తమ సిబ్బంది యొక్క హాజరును అటెండెన్స్ యాప్ ఆధారంగా ప్రతి రోజు నమోదు చేయాలన్నారు. అటెండెన్స్ యాప్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించ డం జరుగుతుందని, అటెండెన్స్ యాప్ హాజరు నమోదు ఆధా రంగానే జీతాలు చెల్లిం చబడతా యని ఇందులో ఎలాంటినిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు, జిల్లా అధికారులు అందరు తమ ఆధీనంలోని జిల్లా, మండల, గ్రామ పంచాయతీస్థాయి కార్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది వారి కుటుంబ సభ్యులు అందరూ ఓటర్లుగా న మోదై ఉండేటట్లు ఓటర్ల అవగాహన వేదిక నిర్వహించి ఇప్పటి వరకు ఎవరైనా ఓటరుగా నమోదు కాకుంటే వెంటనే నమోదు చేయించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా ఓటరుగా నమోదు అయ్యేటట్లు చూసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరిం చేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజల నుండి వివిధ సమస్యలపై 50 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారా యణ అమిత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి మహేందర్ రెడ్డిని కలిసిన ఎంపీడీఓలు



వికారాబాద్, సెప్టెంబర్ 04, మనం ప్రతినిధి:రాష్ట్ర సమాచార పౌర సంబంధాల మరియు ఘనులు భూగర్భ ఓనర్ల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డిని కలిసిన వికారాబాద్ జిల్లా ఎంపీడీవోలు.మంత్రిగా మహేందర్ రెడ్డి బాధ్యతలను స్వీకరించిన నేపథ్యంలో ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చమని ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.అభివృద్ధిలో ఎంపీడీవోలు ప్రభుత్వ కార్యక్రమాలను వేగవంతం చేయాలని మంత్రి మహేంద్ర రెడ్డి వారికి సూచించారు.

## నీటి ఎద్దడిని తీర్చిన ఘనత సర్కారుదే

- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి



కోటపల్లి, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో నీటి ఎద్దడిని నివారించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. అంతేకాకుండా బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తీవ్రంగా ఉన్న నీటి ఇబ్బందులను తీర్చేందుకు మిషన్ భగీరథ తో మంచినీటి సమస్యను తీర్చి మహిళల కళ్ళల్లో ఆనందాన్ని తెచ్చాడని ఎక్కడ చూసినా నీటి కొరత లేదని ఇటువంటి ఘనతకు ముఖ్య కారకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. గత ప్రభుత్వాలు ఎన్నో సంవత్సరాలుగా పరిపాలించిన గ్రామాల్లో అభివృద్ధి చేయక పారిశుద్ధంతో మురుగు కోపాలుగా మారాయని దాంతో వర్షాకాలం వస్తే ప్రజలు అనారోగ్యం పాలై తీవ్ర ఇబ్బందులు పడ్డ సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల అభివృద్ధిలో భాగంగా గల్లి గల్లి లో సిసి రోడ్లు, పంచాయతీలో కార్మికులతో పారిశుద్ధ్య పనులను చేసి గ్రామాల్లో పరిశుభ్రతను తెచ్చిన ఘనత తెలంగాణ సర్కారుదే అని అన్నారు. అనంతరం కొంతమంది సర్పంచులు గ్రామాల్లో అంగన్వాడీ కార్యకర్తల పనితీరు బాగాలేదని ఐసిడిఎస్ ధనలక్ష్మి దృష్టికి తెచ్చారు. కొన్ని గ్రామాల్లో మరుగుదొడ్లు లేక గ్రామ పరిసర ప్రాంతాలు బహిర్భూమికి పోవడంతో దుర్గంధం వెదజల్లుతుందని మరుగుదొడ్లు లేని వారికి మరుగుదొడ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని మహిళా సంఘాల ఏపిఎం శివయ్యకు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు సూచించారు. అందుకు స్పందించిన ఏపిఎం శివయ్య 5 నుండి 15 వరకు గ్రామాల్లో నిర్వహించ మహిళా సంఘాలకు అవగాహన కార్యక్రమాన్ని పెడతామని సమాధానం ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెసులో కోన్...?

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్ల ఆసక్తి
- నియోజకవర్గంలో మొదలైన చర్చలు
- అయోమయంలో రమేష్ మహారాజ్

తాండూరు సెప్టెంబర్ 04 మనం న్యూస్: బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల జాబితా విడుదల చేసిన క్షణం నుంచి ప్రతి ఒక్కరి చూపు కాంగ్రెస్‌పై పడింది. టిఆర్ఎస్ అభ్యర్థులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎంచుకొనున్నట్లుగా తెలుస్తుంది. తాండూరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచి బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన రోహిత్ రెడ్డిని ఎలాగైనా ఓడించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నట్లుగా క్లియర్‌గా తెలుస్తోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి అవకాశం ఉన్న వేరే అభ్యర్థికి రమేష్ మహారాజ్ అవకాశం కల్పించి తన పట్టును కోల్పోయారు. ఆ కారణంగానే కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తలు, నాయకులు,రమేష్ మహారాజ్ కు అనుకూలంగా లేనట్లుగా సమాచారం. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ తరపున తాండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బరిలో ఉండేందుకు పదిమందికి పైగా జాబితాలో పేరు నమోదు చేసినట్లుగా తెలుస్తోంది. తాజాగా రఘువీరారెడ్డి, కేఎల్ఆర్, రమేష్ మహారాజ్ ల పేర్లు ఢిల్లీ అధిష్టానం దృష్టిలో ఉన్నట్లుగా ప్రచారం సాగింది. ప్రస్తుతం రమేష్ మహారాజకు కాకుండా కేఎల్ఆర్‌కు పార్టీ అధిష్టానం టికెట్ ఇవ్వబోతుందన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. తాండూరు నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ మహారాజ్ కు అనుకూలంగా లేని కారణంగా, పార్టీ నుండి రమేష్ మహారాష్ట్ టికెట్ ఇస్తే గెలిచే అవకాశాలు లేవని పార్టీ నాయకులు ప్రజలు, గట్టిగానే ఆరోపణలు చేస్తున్నారు. మరోపక్క బీసీ బిడ్డగా రమేష్ మహారాజ్ కి టికెట్‌ను ఇవ్వాలని బీసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ బీసీలకు టికెట్లను కేటాయించకుండా అవమానపరిచిందని,

కాంగ్రెస్ పార్టీ అయినా బీసీలకు మద్దతుగా బీసీ అభ్యర్థికి తాండూరు టికెట్ను ఇచ్చి బీసీల మద్దతు కాంగ్రెస్‌పై ఉండేటట్టుగా చూసుకోవాలని హెచ్చరించారు. తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎటు చూసినా కాంగ్రెస్ పార్టీ గురించే జోరుగా చర్చలు సాగుతున్నాయి. మరి నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ అభ్యర్థిని ప్రకటిస్తుందో అనే ఉత్కంఠ ప్రతి ఒక్కరిలో మొదలైంది.

# తాండూర్ అసెంబ్లీ స్థానాన్ని బీసీలకు ఇవ్వాలి

- తాండూర్ కు సంబంధం లేని కేఎల్ఆర్ పేరు ఎందుకు
- అధిక జనాభా ఉన్న బీసీల కాకుండా ఇతరుల కేటాయిస్తే ఊరుకునేది లేదు
- గత కొన్ని సంవత్సరాల నుండి పార్టీకి సేవ చేస్తున్న రమేష్ మారాజ్ కి టికెట్ కేటాయించాలి
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ
- బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి డిమాండ్



తాండూరు సెప్టెంబర్ 04 మనం న్యూస్: 65 శాతం పైగా బీసీల జనాభా కలిగిన తాండూర్ అసెంబ్లీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ బీసీ సామాజికవర్గంకు చెందిన పిసిసి ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్ టికెట్ కేటాయించాలని బీసీల కాకుండా ఇతర సామాజివర్గానికి కేటాయిస్తే బీసీల అగ్రహానికి గురవుతారని తద్వారా తాండూరులో కాంగ్రెస్ పార్టీ నామ రూపం లేకుండా పోతుందని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఇప్పటికే టిఆర్ఎస్ పార్టీ 115 స్థానాలు అసెంబ్లీ స్థానాలు ప్రకటిస్తే అందులో కేవలం 22 మాత్రమే బీసీ సామాజివర్గానికి కేటాయించడం చాలా దురదృష్టకరం కొన్ని కులాలుకు మాత్రం ఒక్క టికెట్ కూడా కేటాయించకపోవడం ముఖ్యంగా బీసీ వర్గంలో అత్యధికంగా ముదిరా జులు ఉన్నప్పటికీ టిఆర్ఎస్ పార్టీ వారికి ఒక సానాన్ని కేటాయిం చకపోవడం వల్ల ఒక దుర్మార్గమైన చర్యగా యావత్ తెలం గాణ ముదిరాజ్ సమాజం పేర్కొంటుంది అని అన్నారు బీసీ సామా జిక వర్గానికి చెందిన మహా రాజుల కుటుం బంగత దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ తాండూర్ నియోజకవర్గంలో కాంగ్రె స్ పార్టీ ఇంచార్జ్ రమేష్ మ హారాజ్ గత కొన్ని సంవత్సరాలుగా పార్టీని తన భుజస్కందాలపై వేసుకొని అన్ని పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలకు చేదుడువా దుడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని తాండూర్ నియోజక వర్గంలో బలో పేతం చేయడంలో ఎంతో కృషి చేసిన రమే ష్ మహారాజు కు కాకుండా తమ రెడ్డి ఆధిపత్యం కోసం పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆడుతున్న ఒక్క డ్రామాలా ఉంది అని రాజ్ కుమార్ అను మానం వ్యక్తం చేశారు తాండూర్ ప్రజలకు ముక్కు ముఖము తెలియని కేఎల్ఆర్‌ని తాండూర్‌కి తీసుకురావాలి అని ఆలోచనలో ఉన్న రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటో అర్థం అవడం లేదు బీసీ సామాజివర్గానికి కాకుండా ఇతర సామా జిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే తాండూర్ నియోజక వర్గంలో బీసీ లంతా తిరగబడతారని తాండూర్‌లో కాంగ్రెస్ పార్టీ నామ రూపం లేకుండా పోతుందని అన్నారు కావున కాంగ్రెస్ పెద్దలు తాండూర్ అసెంబ్లీ టికెట్ విష యంలో ఆలోచన చేసి సరియైన నిర్ణయం తీసుకోవాలని రాజ్‌కు మార్ కందుకూరి ఒక ప్రకటనలో డి మాండ్ చేశారు

# ప్రాజెక్టుల వద్దకు పర్యాటకుల అనుమతి రద్దు

- ప్రమాదాలను గుర్తించి రాకపోకల నిలుపుదల విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



తాండూరు, సెప్టెంబర్ 04. మనం న్యూస్ : భారీ వర్షాల సంధార్బంగా పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ. కోటి రెడ్డి అప్రమత్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లా ఎస్పీ సోమవారం రోజు సెట్ కాన్పరెన్స్ నిర్వహించి పోలీస్ అధికారులను అప్రమత్తం చేసినారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఉండుటకు పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలలో వాగులు పొంగిపొర్లే ప్రాంతాలలో బందోబస్త్ ఏర్పాటు చేసుకోవాలని, భారీ వర్షాల సంధార్బంగా తీసు కోవాల్సిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.జిల్లా పోలీస్ అధికారులకు ఎస్పి సూచనలు తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వాగులు వంకలు కల్వర్టులు పొంగిపొర్లుతున్నందున ప్రజలెవరూ నీటి ప్రవాహాలను దాటడానికి వీలులేకుండా ముందస్తుగా రోడ్డుకు రెండు వైపులా స్టాపర్ కోన్స్ ఏర్పాటు చేసి రోడ్డు బ్లాక్ చేసి పోలీస్ అధికారులు సిబ్బందితో బందోబస్త్ ఏర్పాటు చేయాలని. అధికారులు సిబ్బంది అప్ర మత్తంగా ఉండి విధులు నిర్వహించాలని రాబోయే రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ వారి పరిధిలో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. భారీ వర్షాల సంధార్బంగా వాహనాలు చెడిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పాటే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ఎలాంటి ట్రాఫిక్ జామ్‌లు లేకుండా చూసు కోవాలి. జిల్లాలోని ప్రాజెక్టలను, చెరువులను ప్రజలు సందర్శించే అవకా శం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, ప్రాజెక్టల పరిసర ప్రాంతాలకు ప్రజలను అనుమతి ఇవ్వవద్దని తెలిపారు. బ్రిడ్జీలు చెరువులు కల్వర్టులపై నుండి వర్షం నీరు పొంగి ప్రమాదాలు జరగకుండా, ఎప్ప టికప్పుడు నీటి ప్రవాహాల ఉధృక్తి గురించి తెల్సుకోని జాగ్రతలు పాటించాలి. పోలీస్ అధికారులు సంబంధిత అధికారులతో, గ్రామ ప్రజలతో సమన్వయంలో ఉండి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చూసుకోవాలి.జిల్లా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రతలు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో జిల్లా ప్రజలందరూ అప్ర మత్తంగా ఉండాలి, చాలా సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకున్న పాడుపడ్డ ఇండ్లల్లో ఉండకూడదని, వర్షానికి గోడలు నాని కూలి, ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది అని, అలాగే పాడు పడ్డ బావులు, చుట్టూ కంచెలేని బావుల దగ్గర జాగ్రతగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని పలు గ్రామాలకు వెళ్లాలంటే వాగులు వంతెనలు దాటవలసి వుంటుంది కావునా ప్రజలు వరద ఉధృతిని గమనించి దాటలని, భారీ వర్షాల కార ణంగా గ్రామాలకు వెళ్ళే రోడ్లు గాని, రహదారులుగాని, పొలాలకి వెళ్ళే బాటలు కొట్టుకోనిపోయే అవకాశం ఉంది, కావునా ఎక్కడైనా రోడ్లు, వంతెనలు తెగిపోయి రాకపోకలు నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడినా పోలీస్ అధికారులకు, సంబందిత అధికారులకు తెలపాలని, వర్షాల వలన చెరువులు, కుంటలు, వాగులు నీటితో నిండి ఉప్పొంగుతుంటాయి, వాగులు ప్రమాద స్థాయిలో పరుగులు పెడుతున్న సమయంలో ఎట్టి పరిస్థితుల్లో వాగులు దాటే ప్రయత్నం చేయకూడదు అని, ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ప్రజలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారులకు గాని డైల్ 100 కు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపినారు.

# రైతులు వ్యాపారుల అభివృద్ధికి కృషి చేయాలి

- ఘనంగా తాండూరు దిగ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్
- నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం
- అసోసియేషన్ సభ్యులకు ఘనంగా సన్మానం






తాండూరు, సెప్టెంబర్ 04, మనం న్యూస్: తాండూరు దిగ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరమహోత్సవం సోమవారం పట్టణంలోని సల్లా గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమనికి తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్,జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి,లు హాజరయ్యారు. రైతులు, వ్యాపారులు అభివృద్ధికి కృషి చేయాలని, వారి సమక్షంలో అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా వెంకట్రాములు గౌడ్, ఉపాధ్యక్షులుగా బి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా పటేల్ కిరణ్, సంయుక్త కార్యదర్శిగా సీహెచ్ భోజిరెడ్డి, కోశాధికారిగా బి. కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా పటేల్ రాంరెడ్డి, సల్లా దామోదర్, బంటారం సుధాకర్, దినేష్ సింగ్ ఠాకూర్, కట్కం వీరేందర్, మంకాల రవీందర్, మల్లెపల్లి మధుసూదన్, రాజేష్ సోని, శంభుని నర్సింలు, జి.మల్లప్ప యాదవ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, లైబ్రరీ చైర్మన్ రాజుగౌడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. తాండూరులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సహకారంతో రూ. 30 కోట్లతో కొత్త మార్కెట్ యార్డు నిర్మాణం చేసుకోబోతున్నామన్నారు. గంజ్లోని కార్మికులకు డబుల్ బెడ్ రూం, గృహలక్ష్మి పథకాల్లో ప్రాధాన్యమివ్వడం జరుగుతుందన్నారు.అదేవిధంగా దిగ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ రైతులకు, వ్యాపారుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అసోసియేషన్‌కు అండగా ఉంటామన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, యాలాల ఎంపీపీ బాలేశ్వ ర్ గుప్త, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు నాగారం నర్సింలు, మార్కెట్ కమిటీ కార్యదర్శి రాజేశ్వరి, బీఆర్ఎస్ యువనాయకులు రొంపల్లి సం తోష్ కుమార్, అసోసియేషన్ సభ్యులు, వ్యాపారులు, సంఘాల ప్రతిని ధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దైవభక్తిని ఆలవర్చుకోవాలి

జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): ప్రతి ఒక్కరు దైవ భక్తిని ఆలవర్చుకోవాలని జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యాయాదవ్ అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం మండలం కుంచమర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చిని ప్రారంభించారు. ఆనంతరం చర్చిలో ప్రార్ధనాలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్ర లింగరాజు, వై.వీ రమేష్, డేవిడ్ బ్రెయినాడ్, డ్రోసు, తవిటి భాగ్యమ్మ, పానుగంటి సుహాసిని, జాని, మౌనిక, లింగరాజు, మేడి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన వర్గాల సంక్షేమమే సర్కారు ధ్యేయం



కోటపల్లి సెప్టెంబర్ 4 (మనం న్యూస్): వెనుకబడిన వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మండల పార్టీ సీనియర్ నాయకులు పతంగి పాండు అన్నారు. సోమవారం నాడు మైనార్టీ బందు కింద వచ్చిన 6 మైనార్టీ బందు చెక్కులను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా ప్రధాన కార్యదర్శి సుశీల్ కుమార్ తో కలిసి పంపిణీ చేశారు

## వల్లపురంలో ఘనంగా బోనాల పండుగ



నడిగూడెం, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగను గ్రామస్థులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు చెల్లించుకొని తమ మొక్కను తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధిలులు అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ముందుకు వెళ్లాలి



జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): యువత స్వయం ఉపాధితో ముందుకు వెళ్లాలని జాజిరెడ్డిగూడెం మండల జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. సోమవారం అర్వపల్లి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ రెస్టారెంట్‌ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన ఆహారంను అందించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేష్, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, బైరబోయిన సంతోష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ నియంత్రణ కోరకు భారీ గేట్స్ ఏర్పాటు చేయాలి



జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): సూర్యాపేట-జనగాం రహదారిపై ఈటూర్, ఫణిగిరి స్టేజీల వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతూ అనేక ప్రాణాలు పోయాయని టెక్నో డిడ్ఐటీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్ వంగూరి దామోదర్ అన్నారు. ఈసందర్బంగా దామోదర్ మాట్లాడుతూ వాహనాలు అతివేగంగా వస్తూ రోడ్డు దాటుతున్నటువంటి ప్రజలకు ఢీ కొనడంతో అనేక ప్రాణాలు పోతున్నాయని ఇటీవల జరిగిన ప్రమాదంలో ఈటూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. పోలీసు వారు రోడ్డు భవనాల శాఖ అధికారులు స్పీడు నియంత్రణ కొరకు కావాల్సిన బారికెడ్స్‌నీ స్పీడ్ లిమిట్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం నాగారం మండల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ముత్తయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో దిగుళ్ల నర్సయ్య, పెద్దపల్లి నర్సింహా, బొట్టు సురేష్, రాంపల్లి రమేష్, దేవి, సందీప్, లవకుమార్, పేరాల గోపి తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ డేవిడ్

మహబూబాబాద్, సెప్టెంబర్, 04, (మనం ప్రతినిధి): సెప్టెంబర్ 15వ తేదీన జరిగే టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్రం నిర్వహించే టెట్-2023 పరీక్షల ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ పరీక్షల సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టెట్ పరీక్షలను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధులు కావాలన్నారు. జిల్లాలోని 2 డివిజన్ లైన తొర్రూర్, మహబూబాబాద్‌లలో పరీక్షలు నిర్వహించనున్నామన్నారు.ఈ నెల 15వ తేదీన నిర్వహించే టెట్ పరీక్ష లో పేపర్1, పేపర్ 2 ఉంటాయన్నారు. మొదటి పేపర్ ఉదయం 9:30 గంటల నుండి మధ్యహన్నాం 12గంటల వరకు జరుగనున్నదని, 17 పరీక్షా కేంద్రాలలో 3845 మంది పరీక్ష వ్రాయనున్నట్లు తెలిపారు. మధ్యహన్నాం జరిగే పేపర్-2 పరీక్ష 2.30 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు 15 పరీక్షా కేంద్రాలలో 3242 మంది విద్యార్థులు పరీక్ష లకు హాజరు కానున్నట్లు తెలిపారు. మొత్తంగా 7087 మంది టెట్ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.పరీక్షల భద్రత కొరకు పోలిస్ శాఖ బందోబస్తు ఏర్పాట్లు, ప్రశ్నపత్రాలకు రెవిన్యూ,విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పర్యవేక్షణకు అదేశించామన్నారు. పరీక్షల పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల నిర్వహణకు విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగాను, మున్సిపాలిటీ నుండి శానిటేషన్, త్రాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ ఏర్పాట్లు, పరీక్షా కేంద్రాలలో గాలి, వెలుతురు ఉండే విధంగా లైట్స్, ఫ్యాన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వైద్య శాఖ శిబిరాలు ఏర్పాటుచేయాలన్నారు. సి.సి.కెమెరాల పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణ చేపడతామన్నారు.సెల్ ఫోన్‌లకు అనుమతి లేదని అలాగే గాజులు, చెవి రింగ్‌లు, బూట్లు తో పరీక్షాకేంద్రాలకు అనుమతించబోమన్నారు.ఆర్టీసీ అధికారులు పరీక్షా సమయాలను బట్టి బస్ లను నడపాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఈ సమన్వయ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, ఆర్డీఓ అలివేలు, జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, ఆర్టీఓ వెంకన్న,తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి, విద్యుత్ శాఖ డి.ఈ. సునీత దేవి, విద్యాశాఖ అధికారులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



తొర్రూర్, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహనా కలిగి ఉండాలని భారత టెలికం ప్రాదికార సంస్థ కాగ్ సభ్యులు రావూరి ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని సమత డిగ్రీ కళాశాలలో షేర్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలసామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులను క్లిక్ చేయడంతో అకౌంట్ లో ఉన్న డబ్బులు కాజేస్తున్నారని, అలాంటి మోసాలకు గురైనప్పుడు సైబర్ క్రైమ్ వెబ్ సైట్‌లో ఫిర్యాదు చేయాలని, వ్యాపార ప్రకటనలు, ఇతర ఎస్ఎంఎస్‌లను నియంత్రణ చేయడం ఎలాగో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. టెలికం రంగంలో భారతదేశం లోనే ట్రాయ్ రెండో స్థానంలో ఉందని, వినియోగదారులు ఉత్తమ సేవలు పొందేలా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ట్రాయ్ నిబంధనల మేరకు నెట్‌వర్క్ సంస్థలు పని చేస్తాయని, 2006నుండి మొబైల్ నంబర్ పోర్టబిలిటీ అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కోట రఘు నాథ రెడ్డి, ప్రిన్సిపాల్ వి. వెంకన్న, వసుంధర మహిళా కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు రమేష్, సి హెచ్. నరేష్, కళా శాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు, విద్యార్థినులకు అండగా జిల్లా షీ టీమ్

- గవర్నమెంట్ ఏహెచ్ఎస్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో సదస్సు




కురవి, సెప్టెంబర్ 04, (మనం న్యూస్) : జిల్లా ఎస్పీ చంద్రమోహన్ అదేశాల మేరకు జిల్లా సిసిఎస్ ,షీ టీమ్ ,ఏ హెచ్ టి యు భరోసా ఇంచార్జ్ సిఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏహెచ్ఎస్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ సునంద , షీ టీం సిబ్బంది ఏఎస్ఐ ఆనందం , ఉమెన్ పిసి పార్వతి, పిసి రమేష్ ,ఏ హెచ్ టి యు సిబ్బంది ,భరోసా సిబ్బంది జోష్న, రేణుక పాల్గొన్నారు. మహిళల చట్టాలు, షీ టీమ్ ఉపయోగాలు, డయల్ 100, ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ లపై,అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూ విద్యార్థినిలు క్రమశిక్షణ, సామర్థ్యం, పాజిటివ్ ఆలోచనలతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా ఏర్పరుచుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలని, పోలీసులు మహిళల పిల్లల భద్రత కోసం నిరంతరం పని చేస్తున్నాయని, మహిళలు,విద్యార్థినులు ఆపద సమయంలో డయల్ 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656935లేదా క్యూఆర్ కోడ్ చేయవచ్చని తెలిపారు. నేటి కాలంలో బాల బాలికలపై మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు,యువతి యువకులు సైబర్ క్రైమ్ బారిన పడకుండా,అందరికి సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయి నట్లుగా గుర్తిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు, డయల్ 100కి సమాచారం అందిస్తే వీలైనంత వరకు మీ డబ్బులు మీకు వస్తాయన్నారు. ఈ కార్యక్రమం నందు స్కూల్ ప్రధానో పాధ్యాయుడు బి వెంకన్న, హాస్టల్ వార్డెన్ పద్మ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత పాలనకు చరమగీతం పాడాలి

- సిపిఎం రాష్ట్ర నాయకులు సోమయ్య




గార్ల సెప్టెంబర్ 04, (మనం న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సిపిఎం రాష్ట్ర నాయకులు పి సోమయ్య అన్నారు.అధిక ధరలను నియంత్రించాలని రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో సోమయ్య మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నల్లధనం వెలికితీసి ప్రజల జన్ ధన్ ఖాతాలో వేస్తామని ప్రగల్భాలు పలికాడని అధిక ధరల పెరుగుదలతో దారిద్ర్యం, నిరుద్యోగం పెరుగుతుంటే ఆదాని,అంబానీ, కార్పొరేటర్‌లకు దేశ సంపదను దోచి పెడుతున్నాడని మండిపడ్డారు. నీళ్లు, నిధులు, నియమాకాలే లక్ష్యంగా ఏర్పడిన రాష్ట్రంలో సియం కేసీఆర్ కొంత మందికి మాత్రమే పోడు హక్కు పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు,దళిత బంధు,బిసి బంధు,గృహలక్ష్మి పథకాలను కట్టబెడుతూ ప్రభుత్వ పథకాలని నీరు గార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పథకాల ఎంపికలో ఎమ్మెల్యే లు,అధికార పార్టీ నాయకుల జోక్యాన్ని తగ్గించి గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని,వృద్దాప్య పెన్షన్ లు,రేషన్ కార్డులు మంజూరు చేయాలని తదితర డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు స్వాతి బిందుకు అందజేశారు. ముందుగా స్థానిక నెహ్రూ సెంటర్ నుండి పట్టణ పురవీధుల గుండా దరఖాస్తు దారులు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు జి.రాజారావు, వి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి, బి.లోకేశ్వరావు, ఎ.వీరాస్వామి, ఆర్.శ్రీను, టి.రమా, బాబు,వి.మోహన్,ఎ.రామకృష్ణ,ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు, వి.కొండయ్య, ఎస్.వెంకటేశ్వర్లు,కై బాబు, మల్లయ్య,ఆర్.సాయిరాం, బి. వీరన్న, వివిధ గ్రామాల నుండి దరఖాస్తు దారులు భారీగా హజరైయారు.

## పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి

- సిపిఎం మండల నాయకులు నందిపాటివెంకన్న



మరిపెడ, సెప్టెంబరు 04, (మనం న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుపెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ (ఎం )మండల నాయకులు నందిపాటి వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం అబ్బాయి పాలెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల ను ప్రజలకు వివరించటానికి ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు అఖిలభారత స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందుగా గ్రామంలో పలు వీధులలో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల పాలనలో ప్రజలు వాడుకునే ప్రతి నిత్యవసర వస్తువుల మీద ధరలు పెంచి పేద ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. 2014 బిజెపి అధికారంలోకి రాక ముందు గ్యాస్ ధర 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధర ఇప్పుడు 1200 రూపాయలకు పెరిగిందని అన్నారు. 50 రూపాయలు ఉన్న పెట్రోల్ డీజిల్ ధరలునేడు 110 రూపాయలకు పెరిగిందని గుర్తు చేశారు. కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వ పాలనలో పేదలను దోచి కార్పొరేట్ శక్తులకు పెడుతున్నా కేసీఆర్ ప్రభుత్వం ఒక్క మాట మాట్లాడకపోవడం మోదీ పాలనను సమర్థించినట్లే అవుతుందని అన్నారు. వెంటనే అధిక ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జినక ఎర్ర ఎంకన్న, కొండ ఉప్పలయ్య, జినక సైదులు, జామ్మూర్తి, కొండయ్య, వెంకన్న, పులమ్మ, ఉప్పలమ్మ, మాధవి, వెంకన్న, తదితరులు ఉన్నారు.

## బిజెపి, కాంగ్రెస్ ,టిడిపి, సిపిఐ పార్టీలకు భారీ షాక్

- 95 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరికలు
- అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలోకి
- ఇల్లందు ఎంఎల్ఏ హరిప్రియ నాయక్



ఇల్లందు, సెప్టెంబర్ 04, (మనం న్యూస్) : కామేపల్లి మండలంలో ప్రతిపక్షాలకు షాక్ తగిలింది. ఇల్లందు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుండి ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో 95 కుటుంబాలు చేరాయి. చేరిన వారికి ఎంఎల్ఏ గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన తాను చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పని అయిపోయిందని, వారి నాయకత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఆ పార్టీలో ఉంటే అభివృద్ధి ఉండదని అందుకే అందరూ మూకుమ్మడిగా బిఆర్ఎస్ లో చేరారన్నారు. కేసీఆర్ నాయకత్వన కేటీఆర్ మార్గనిర్దేశంలో ఇల్లందు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు ఉంచామన్నారు..తామేవరిని విమర్శించాల్సిన అవసరం లేదని తాము చేస్తున్న అభివృద్ధి ప్రజలకు తెలుసని వారి కళ్ళముందే కనపడుతుందని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పరిస్థితి ఏంటి అనేది ఈ ఇల్లందునియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసని, వారిని తిరస్కరించాడానికీ ప్రజలు కంకనబద్ధులై ఉన్నారని అన్నారు. గత పాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోని ఇల్లందు నియోజకవర్గం తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ఎంతో అభివృద్ధి అయిందో చూడాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని, అందరికి అండగా ఉంటామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన ముఖ్య నాయకులు కన్నమాల వెంకటేశ్వర్లు (సిపిఐ), మంచాల వెంకన్న.(కాంగ్రెస్), చిప్పలపల్లి పుల్లయ్య.(టీడీపీ), మేదర సరిత(బీజేపీ), సీలపాక శేషయ్య(కాంగ్రెస్) ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు,రైతు బంధు సమన్వయ సమితి కన్వీనర్ అంతోటి అచ్చయ్య, కామేపల్లి ఎంపీపీ బానోత్ సునీత,కామేపల్లి వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మి, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కర్ణమాల రాంబాబు, కొత్త లింగాల కోట మైసమ్మ దేవస్థానం చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, ఇల్లందు మార్కెట్ మెంబర్ కేలోత్ భాస్కర్, అజ్మీర రాందాస్, ముచ్చర్ల సర్పంచ్ జాయ్ లూసీ,గుడివాడ శ్రీనివాస్,అజ్మీర కుమార్, గండమల్ల, రమేష్, ముప్పల రాము, మేదర శ్రీను, ఏనుటి రామ్ నరసయ్య, కూరం, సుధాకర్, కాలంగి విజయరాజు,యనమల వినోద్, బియ్యని వినయ్ ,ఏర్పుల సుధాకర్, మార్కంపూడి రాంబాబు ,బాలేదుల రఘు, మాగంటి సందీప్, యనమాల కళ్యాణ్, అంతోటి ప్రణయ్, ఏర్పుల విజయ్, సోమందుల ప్రశాంత్, కన్నమాల రాజు,రాయి కంటి నరసయ్య, కామ వెంకన్న, కన్నమాల ముత్తయ్య, బొందల వీరభద్రం, ఏనుటి పిచ్చయ్య, దోమల బాలశౌరి, మొండ్రు పుల్లయ్య స్వామి, ముండ్రు మురళి, మంద రామకృష్ణ, సోమందల పేరమ్మ,అంతోటి లలితమ్మ, జయమ్మ, యనమల రాణి, యనమల వసంత, శిలపాక ఇందిరా, పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఎమ్ ఉద్యోగుల ప్రదర్శన ధర్నా




భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 04, (మనంప్రతినిధి): నేషనల్ హెల్త్ మిషన్ విభాగంలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న పార్మాసిస్టులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నిషన్లు, డీఈవోలు, కాంటిజెంట్ వర్కర్లు సోమావారం ప్రదర్శన, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఐదురోజులుగునా సమ్మె చేస్తున్న ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్ నిరసన శిభిరం నుంచి కార్యాలయం ప్రధాన ద్వారం వరకు ప్రదర్శన నిర్వహించారు. నేషనల్ హెల్త్ మిషన్ విభాగంలో పనిచేస్తూప్రజలకు వైద్య సేవలందిస్తున్న తమను రెగ్యులర్ చేయాలనీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్న నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలనీ, ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం డిమాండ్లు పరిష్కరించకుండా మొండిగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎమ్ వివిధ విభాగాల ఉద్యోగులు వి. శ్రీనివాసరావు, జి.శ్రీనివాస్, కే.మాధవి, జి. పార్వతి, డి.వీరన్న, పి.పావని, పి.ప్రశాంత్, జె.సుదర్శన్, జి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్



పెద్దవంగర, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన దంతాలపల్లి సతీష్ కు సీఎంఆర్ఎఫ్ ద్వారా 49 వేల రూపాయల చెక్కును రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్. సుధాకర్ రావు అందించారు, ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిదని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అనారోగ్యం దృష్ట్యా హాస్పిటల్ ఖర్చులలో ఆర్థిక వెసులుబాటును కల్పించడంలో సీఎంఆర్ఎఫ్ ఎంతగానో దోహదపడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, రైతు కోఆర్డినేటర్ మల్లికార్జున చారి,బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కేశబోయిన కుమారస్వామి, దంతాలపల్లి శ్రీనివాస్, హనుమంతు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ పున: ప్రతిష్టకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



పెద్దవంగర, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం వల్మిడి గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి విగ్రహాల పున: ప్రతిష్టకు మండలంలోని బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు, సోమవారం రోజున మండలంలోని దాదాపు అన్ని గ్రామాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో వల్మిడి గ్రామంలో శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రతిష్టించబోయే శ్రీ రామచంద్రుని దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు, వాహనాలను స్థానిక ఎంపీపీ ఈదురు రాజేశ్వరి జెండా ఊపి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్ర శర్మ, నాయకులు శ్రీరామ్ సుధీర్, శ్రీరామ్ సంజయ్, వివిధ గ్రామాల మహిళా సంఘం సిఏలు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించాలి



మహబూబాబాద్, సెప్టెంబర్ 04, (మనం ప్రతినిధి): ప్రజావిజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి. లోని కలెక్టర్ సమావేశమందిరంలో గ్రీవెన్స్ డే పురస్కరించుకొని ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి పలు విజ్ఞప్తులు స్వీకరించారు. మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన మెరుగు కిరణ్ తాను ఎస్సీ కులం నాకు చెందిన దళిత బంధు పథకం వర్తింప చేయడం లేదని అలాగే రెండు పడక గదుల ఇండ్లు, గృహ లక్ష్మి పథకాలు అర్హులకు వర్తింప చేయడం లేదని, అధికారులకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి అందించారు.కేసముద్రం మండలం తిమ్మంపేట గ్రామ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని ఉన్నతాధికారులు ఆకస్మిక పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని పెరుమళ్ళ చరణ్ గౌడ్, చందు, తరుణ్ విజ్ఞప్తి చేశారు.సిరోలు మండలం కొత్తూరు సి గ్రామానికి చెందిన మనిశెట్టి వేణు తన దరఖాస్తు అందిస్తూ తమ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌కు పి.ఈ.టి.నియమించాలని కోరారు. గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన బోడ తారమ్మ తన దరఖాస్తు అందిస్తూ కూలీ పనులకు వెళ్ళగా తన కుడికాలు విరిగినదని తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని జీవనోపాధికి ఇబ్బందులు పడుతున్నందున దివ్యాంగురాలు పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా 118 దరఖాస్తుల స్వీకరణ అనంతరం అదనపు కలెక్టర్ డేవిడ్ అధికారులను ఆదేశిస్తూ త్వరితగతిన విజ్ఞప్తులను పరిష్కరించాలన్నారు.ఈ గ్రీవెన్స్ డేలో జడ్పీ సీఈఓ రమాదేవి డిఆర్డిఓ సన్యాసయ్య జిల్లా అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

- ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష



మరిపెడ, సెప్టెంబరు 04, (మనం న్యూస్): గర్భిణీలు బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని మరిపెడ ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష సూచించారు. సోమవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామ శివారు (పత్తికుంట తండా) అంగనవాడి కేంద్రంలోని బాలింతలు గర్భిణీలకు పోషణ్ మాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ శిరీష మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు తప్పకుండా అంగన్వాడి కేంద్రాలలో పేరు నమోదు చేసుకోవాలని వారందరికీ ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహారాలు తప్పనిసరిగా మీకు అందుతాయన్నారు. గుడ్లు, పప్పు ,ఆకుకూర, పాలు అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్బాయిపాలెం సెక్టర్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు బెస్త సంపూర్ణ, కామిండ్ల లక్ష్మికాంత, మద్దోజ్ కృష్ణకుమారి, ధరావత్ లలిత, అలవాల సత్యవతి, అంగన్వాడీ వర్కర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణి స్త్రీలు బాలింతలు విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే

- ఉచిత చేపపిల్లల పంపిణీ
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్




ఖమ్మం, సెప్టెంబర్ 04, (మనం బ్యూరో) : మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలనే ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలోని మాచినేని చెరువులో ప్రభుత్వం పంపిణీ చేసిన 75 వేల చేప పిల్లలను (రోహు, మ్రిగాల, కట్ల రకాల చేప పిల్లలు) మంత్రి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌తో కలిసి చెరువులో వదిలారు. ముందుగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మత్యకారుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింద న్నారు. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేశారని, నాడు చేపలను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి నేడు ఎగుమతి చేసుకునే స్థాయికి వెళ్లా మన్నారు. రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథ కాలు పార్టీలకతీతంగా అర్హులందరికీ ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. మధ్యవర్తుల వ్యవస్థను రూపుమాపడం కోసం ప్రభు త్వం రాయితీపై చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి మరోసారి గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాల్లో చేపలను విక్రయించడానికి వాహనాలను రాయితీపై ఇచ్చిందని తెలిపారు. నీలి విప్లవంను ప్రోత్సహించేందుకు మత్స్యసంపదను సృష్టిస్తున్నరని అన్నారు. సబ్బండ వర్గాల కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారికి అండగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ఖమ్మం జిల్లాలో సహజ నీటి వనరులపై ఆధారపడి నేటివరకూ జిల్లాలో 186 సహకార సంఘాల నమోదు అయ్యాయన్నారు. ప్రాథమిక సం ఘాలు 143, మహిళ సంఘాలు 30, హరిజన సంఘాలు 6, గిరిజన సంఘాలలో 14031 మంది మత్స్యకారులకు సభ్యత్వం కల్పించామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, 2023-24 సంవత్సరానికి గాను 100 శాతం రాయితీపై జిల్లాలోని 903 చెరువుల్లో 362.59 లక్షల చేప పిల్లలు వదులుటకు లక్ష్యం నిర్ణయించామన్నారు. ఖమ్మం నియోజక వర్గంలోని 54 నీటి వనరుల్లో 3.35 లక్షల చేప పిల్లలు వదలనున్నట్లు ఆయన తెలిపారు. నిబంధనల మేరకు చేప పిల్ల సైజు, రకం, సంఖ్య ఉండేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజ య్ కుమార్, మత్స్య శాఖ ఏడి ఆంజనేయస్వామి, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, రఘునాథపాలెం ఎంపిడివో రామకృష్ణ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, మత్స్య సహకార సంఘాల బాధ్యులు, పాల్గొన్నారు.

## వైద్య పీజి సీటు పొందిన ట్రాన్స్‌జెండర్‌కు కలెక్టర్ సన్మానం



ఖమ్మం, సెప్టెంబర్ 04, (మనం బ్యూరో) : ట్రాన్స్ జెండర్, అట్టడుగు వర్గాలకు రూత్ జాన్ కొయ్యల ఆదర్శంగా నిలిచారని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య పీజీ సీటు పొందిన ఖమ్మం జిల్లాకు చెందిన ట్రాన్స్ జెండర్ రూత్ జాన్ కొయ్యల ను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో ట్రాన్స్ జెండర్‌లకు ఎక్కడా గుర్తింపు లేదని, వారిలో చదువుకున్న వారు చాలా తక్కువని, ఇలాంటి సంక్లిష్ట పరిస్థితులను దాటుకుని రూత్ జాన్ కొయ్యల చరిత్ర సృష్టించారని అన్నారు.రెండు సంవత్సరాలు న్యాయ పోరాటం చేసి, ట్రాన్స్ జెండర్ కోటాలోనే పీజీ సీట్ సంపాదించారని ఆయన తెలిపారు. పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని నిరూపించారని, పీజీ పూర్తయిన తర్వాత ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశం కల్పిస్తానని ఆయన అన్నారు. ప్రతికూల పరిస్థితులకు ఎదురొడ్డి, లక్ష్యం సాధించడం చాలా గొప్ప విషయమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రూత్ జాన్ కొయ్యల మాట్లాడుతూ, అవకాశం కోసం చూడడం కాక, అవకాశాలను సృష్టించాలానే ధ్యేయంగా కష్టపడి చదివినట్లు తెలిపారు. నట జీవితంలో కాక, నిజ జీవితంలోనే ఏదైనా సాధించవచ్చన్నారు. రానున్న రోజుల్లో ట్రాన్స్ జెండర్లకు మంచి అవకాశాలు రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. బి. మాలతి, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్థాయిలో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు



భద్రాచలం, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు కిడ్నీడయా లసిస్ మెషీన్ పాత కాంట్రాక్టు పూర్తి అవ్వడంతో డిసిడిసి హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు కొత్త మెషి న్సని అందించారు. ఈ కొత్త మెషిన్‌ని ఏరియా ఆసుపత్రి సూపర్నెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో అర్ ఏం ఓ డాక్టర్ రాజశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో కిడ్నీ డయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నాయని,వీటిని సద్వినియో గం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిసిడిసి సీనియర్ ఆపరేషనల్ మేనేజర్ (భాస్కర్ ), ఆపరేషనల్ రీజినల్ మేనేజర్ (మహేష్), సెంటర్ మేనేజర్ (అనూష ) యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్నేరుకిరువైపులా ఆర్‌సిసి వాల్ నిర్మాణం

- రూ.690 కోట్లు మంజూరు చేస్తూ జిఓ జారీ
- రూ. 30 కోట్ల మూడు చోట్ల చెక్‌డ్యామ్‌ల నిర్మాణం
- మంత్రిగా నాలుగేళ్ల పని సంతృప్తినిచ్చింది
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్





ఖమ్మం, సెప్టెంబర్ 04, (మనం బ్యూరో) : మున్నేరుకిరువైపులా ఆర్‌సిసి వాల్ నిర్మాణానికి రూ. 690 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జిఓ జారీ చేసిందని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మంలోని తన నివాసంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎనిమిది కిలోమీటర్లు మేర మున్నేరుకు ఆర్‌సిసి వాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఎవరికి ఇబ్బంది లేకుండా ఆర్‌సిసి వాల్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే ప్లాన్ పూర్తయిందని, 33 అడుగులు పైన ఆర్ సిసి రక్షణ గోడ ఉంటుందని అన్నారు. అలాగే మున్నేరుపై మూడు చెక్ డ్యామ్ లు 30 కోట్లతో నిర్మించనున్నట్లు తలెఇపారు. మున్నేరులో వాటర్ ఫ్లో ఉన్నప్పుడు బోటింగ్ పెట్టుకునేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే 180 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళిక సిద్ధమైందన్నారు. మొత్తంగా 1000 కోట్ల నిధులు వరద ఖమ్మానికి పారుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. నాలుగేళ్ళపాటు మంత్రిగా ఉన్న సమయంలో నాకు వెన్నుదన్నుగా ఉండి వేల కోట్ల నిధులు ఇచ్చిన కేసీఆర్ కి రుణపడి ఉంటానన్నారు. నాలుగేళ్ళ కాలంలో 2000 వేల కోట్లు నిధులు ఖమ్మం అభివృద్ధికి ఖర్చు చేశానన్నారు. ఖమ్మం ప్రజల రుణం ఎన్నడూ తీర్చుకోలేనిదన్నారు. తొమ్మిదిన్నర సవంత్సరాలుగా అండగా ఉంటున్న మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ 14న ఖమ్మంలో హరీష్ రావు పర్యటన ఉంటుందని, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ని ప్రారంభించిన అనంతరం మమత ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఖమ్మం ప్రజలు, సీఎం కేసీఆర్, కేటీఆర్ రుణం ఎన్నడూ తీర్చుకోలేనిదన్నారు. త్వరలో ఖమ్మంలో కేటీఆర్ పర్యటన కూడా ఉంటుందన్నారు.

### సంతృప్తిగా ఉంది...

నా జీవితంలో సంతృప్తి తగ్గ విషయం కేసీఆర్, కేటీఆర్ అభివృద్ధిలో ఖమ్మాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పడం, కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాలు అడబిడ్డల ఇళ్లకు వెళ్లి వారికి ప్రభుత్వ ఫలాలు ఇవ్వడం మర్చిపోలేనిదని అన్నారు. 70 ఏళ్ల కాలంలో ఎవరూ చేయని అభివృద్ధి పనులు చేశానని, నా తండ్రి కూడా నేను చేసిన అభివృద్ధి గురించి చాలా ఆనందంగా మాట్లాడుతుంటే ఆత్మసంతృప్తిగా ఉందన్నారు. భూములు రేట్లు లక్షల్లో పెరిగాయంటే కారణం అభివృద్ధి జరగడమేనన్నారు. ఎన్టీఆర్ మహనీయుడి విగ్రహ నిర్మాణాన్ని కూడా కొన్ని దుష్టశక్తులు అడ్డుకోవాలని చూశాయని, ఈ విషయంలో శిఖండి రాజకీయాలు చేసి నా తానా కమిటీ వాళ్ళు ఎదుర్కొని పనులు చేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కమిటీ వారు పిలిస్తే వెళ్తానన్నారు. రాబోయే కాలంలో మూడో సారి గెలిపిస్తే ఖమ్మాన్ని ఇంకా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు. ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి



ఖమ్మం, సెప్టెంబరు 04, (మనం బ్యూరో): ''గ్రీవెన్స్ డే''లో సమర్పించిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎర్రుపాలెం మండలం రాజులదేవరపాడు గ్రామానికి చెందిన బండారు అనురాధ తాను రాజులదేవర పాడు అంగన్వాడీ సెంటర్‌బూ2 నందు అంగన్వాడీ హెల్పర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోగా హెల్పర్గా సెలక్ట్ చేయడం జరిగినదని కాని ఇప్పటి వరకు ఎలాంటి ఆర్డర్ ఇవ్వలేదని, తనకు ఆర్డర్ ఇప్పించి న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా సంక్షేమ శాఖాధికారిని ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడ గ్రామంకు చెందిన ఎన్.రేణుక 20 సంవత్సరాల క్రితం తన భర్త చనిపోవడం జరిగినదని, తనకు ఇంటి స్థలం కాని, ఇళ్లుకాని లేవని తనకు ఒక కుమార్తెయని, తనకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం కలెక్టరేట్ డబుల్ బెడ్రూమ్ విభాగం పర్యవేక్షకులను ఆదేశించారు. చింతకాని మండలం నేరడ గ్రామంకు చెందిన షేక్ జరీనా 2 సంవత్సరాల క్రితం తన భర్త చనిపోవడం జరిగినదని తనకు ఎలాంటి ఆదెరువు లేదని, వితంతు పింఛనుకు దరఖాస్తు చేసుకోవడం జరిగినదని, వితంతు పింఛను ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. చింతకాని మండలం నాగిలిగొండ గ్రామానికి చెందిన చాట్ల వాసుదేవరావు తాను డిగ్రి వరకు చదువుకోవడం జరిగినదని, దళితబంధు సర్వే సమయంలో తాను హైద్రాబాదులో ఉండటం జరిగినదని సమాచారం లేక పోవడంతో తాను దళితబంధు పథకంకు దరఖాస్తు చేసుకోలేక పోయినానని తనకు దళితబంధు పథకం మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ను కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం రెబ్బవరం గ్రామంకు చెందిన దారా నాగమని, భర్త జానుకోటి తాము ఎపిజివిబి రెబ్బవరం బ్యాంకులో వ్యవసాయ అవసరాల నిమిత్తం రూ.80, వేలు ఋణం తీసుకోవడం జరిగినదని, ప్రభుత్వం కల్పించిన రుణమాపీ పథకంలో తన పేరు లేదని, అట్టి రుణమాపీ వర్తింప చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఎల్డిఎం, వైరా తహశీల్దారును ఆదేశించారు. కంచికచర్లకు చెందిన కొమ్మురి లక్ష్మి, భర్త భాస్కరరావు తమకు దెందుకూరు గ్రామం నందు సర్వే నెం.40/ఐ లో 1.9 ఎకరం తొమ్మిది కుంటల భూమి కలదని, కొత్త పాసుపుస్తకము నందు అట్టి భూమి తమ ప్రమేయం లేకుండా విభజించబడి 40/ఐ, 40/ఐ2 లుగా వేరొకరిపై నమోదు చేయడం జరిగినదని అట్టి భూమికి సంబంధించిన ప్రతులను సమర్పించు చున్నామని వాటిని పరిశీలించి తమకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం వైరా తహశీల్దారును ఆదేశించారు. ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలెంకు చెందిన వేమిరెడ్డి రంగారెడ్డి తనకు వారసత్వంగా చొప్పకట్లపాలెం గ్రామ రెవెన్యూలో సర్వేనెం.111/అలో ఒక ఎకరము భూమి కలదని , అట్టి భూమిని ధరణిలో దరఖాస్తు చేసుకోవడం జరిగినదని, పాసు పుస్తకము ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ధరణి విభాగం పర్యవేక్షకులను కలెక్టర్ ఆదేశించారు. ''గ్రీవెన్స్ డే''లో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణమాస కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం, సెప్టెంబర్ 04, (మనం న్యూస్) : సెప్టెంబర్ నెలలో చేపట్టే పోషణ మాస కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో పోషణ మాస కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోషణ మాస కార్యక్రమంలో ఆరోగ్యానికి చిరుధాన్యాల వినియోగం - వాటి లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు లైన్ డిపార్ట్మెంట్‌లు అయినవైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యా తదితర శాఖలు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో రక్త హీనత, ఇతర జబ్బులను అరికట్టడానికి పోషణ మాస కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి అంగన్వాడీ సెంటర్ ద్వారా 5 సంవత్సరాల లోపు పిల్లలు ప్రతి ఒక్కరికి ఖచ్చితమైన బరువు, కొలతలు నిర్దిష్ట ప్రమాణాల్లో ఉన్నాయా లేదా చూడాలన్నారు. ఇప్పటి వరకు ఏ పిల్లవాడికి ఏ ఏ టీకాలు ఇవ్వడం జరిగింది, ఇంకా మిగిలిపోయిన టీకాలు ఉంటే చర్యలు తీసుకోవాలని అన్నారు. నట్టాల నివారణ మందుల పై విస్తృతంగా ప్రచారం, అవగాహన కార్యక్రమం చేపట్టాలన్నారు. పిల్లలు, గర్భిణీలకు పౌష్టికారంపై అవగాహన కల్పించడం, 6 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలలో మామ్, సామ్ పిల్లలను గుర్తించి, వారిని మాములు పిల్లలుగా చేయుటకు చర్యలు చేపట్టాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు, పాఠశాలలు, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాలు, కళాశాల, వసతి గృహాలలో కిచెన్ వార్డెన్లు నిర్వహించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్యం, పౌష్టికాహారం, బాల్య వివాహాల నిర్మూలన, మహిళలకు ఉపాధి అవకాశాలు వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. కౌమార దశ అమ్మాయిలు, గర్భిణీలకు రక్త పరీక్షలు నిర్వహించి, జిల్లాలో ఎంతమంది రక్త హీనతతో బాధపడుతున్నారో ఖచ్చితమైన నివేదిక రూపొందించాలన్నారు. మున్సిపాలిటీ, మండలాలు, ప్రతి గ్రామంలో పౌష్టికాహారం, చిరుధాన్యాల ఉత్పత్తి, వినియోగంపై విస్తృతంగా ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పోషణ్ మాస కార్యక్రమానికి సంబంధించి గోడ పత్రిక, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా అధికారులు, సీడీపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాలను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి పతనం తప్పదు

- ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్
- మొండివైఖరి వీడి క్రమబద్ధీకరణపై స్పష్టమైన హామీ ఇవ్వండి
- కండ్లకు నల్ల రిబ్బన్లతో వినూత్న నిరసన



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 04, (మనం ప్రతినిధి) : న్యాయమైన డిమాండ్ల పరిష్కారంకోసం నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు, రెండో ఏఎన్ఎంలు, 104 అంబులెన్స్ సిబ్బంది నిరవధిక సమ్మె పోరాటం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కండ్లుండి చూడలేని దుస్థితిలో ఉందని, మొద్దు నిద్ర పోతున్న ప్రభుత్వాన్ని ఉద్యమాల ద్వారా తట్టి లేపుతామని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ అన్నారు. నిరవధిక సమ్మెలో పాల్గొంటున్న మూడు విభాగాల ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం దర్నాచౌక్లో ఏర్పాటు చేసిన నిరసన శిబిరాల్లో ఆదివారం నల్లరిబ్బన్లు ధరించి వినూత్న రీతిలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా నరాటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఉద్యమాలను నిర్లక్ష్యం చేస్తోందని, సమ్మె నివారణకు పరిష్కారమార్గాలను అన్వేషించకుండా బెదిరింపులతో సమ్మెలను విచ్చిన్నం చేసే చర్యలకు పూనుకుంటోందన్నారు. కేసీఆర్ పాలనలో ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సంతోషంగా లేదని, నామ మాత్రలపు వేతనాలు చెల్లిస్తూ పబ్బంగడుపుకుంటున్నాడని విమర్శించారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందిస్తున్న వైద్యశాఖలోని వివిధ విభాగాల సిబ్బంది సమ్మె చేస్తుంటే తమకేం పట్టనట్లుగా వ్యవహరించడం దుర్మార్గమైందన్నారు. సమ్మెలను అన్ని ప్రభుత్వ శాఖలకు విస్తరించి పాలనను స్థంభింపచేస్తామని, జరిగే పరిణామాలకు ప్రభుత్వమే భాద్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నిరసన కార్యక్రమాల్లో స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నిషియన్లు, ఫార్మాసిస్టులు, డీఈవోలు, సూపర్వైజర్లు, కాంటిజెన్సీ వర్కర్లు, రెండో ఏఎన్ఎంలు, 104 సిబ్బంది, ఉద్యోగులు శ్రీనివాస్, సింధు, జోగలక్ష్మి, సత్తిబాబు, సుదర్శన్, నాగమణి, వీరన్న, సార్వతి, మాదవి, సజ్జుబేగం, ప్రియాంక, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన బిఆర్ఎస్ అసమ్మతి నాయకులు

- సానుకూలంగా స్పందించినట్లు నాయకులు వెల్లడి



భద్రాచలం, సెప్టెంబర్ 04 ( మనం న్యూస్): భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అసమ్మతి నాయకులు ఆర్థిక మంత్రి హరీష్ రావును సోమవారం నాడు హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బోధ బోయిన బుచ్చయ్య కు కేటాయించాలని,నియోజకవర్గం ఇన్చార్జిగాగా బాలసాని లక్ష్మీనారాయణనే కొనసాగించాలని కోరుతూ భద్రాచలం టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో పాటు బోధ బోయిన బుచ్చయ్య 5 మండలాల అధ్యక్ష ,కార్యదర్శులు,నాయకులు కలిసి భద్రాచలం నియోజకవర్గం లోని టిఆర్ఎస్ పార్టీ విజయ అవకాశాలపై చర్చించినట్లు నాయకులు తెలిపారు. తెల్లం వెంకట్రావు ఒంటెద్ది పోకడలు అవలంబిస్తున్నారని, వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ జాయిన్ అక్కడ టిక్కెట్ రాదని గ్రహించి, మళ్లీ బిఆర్ఎస్ టికెట్ ఆశించి పార్టీలోకి రావటం వలన విజయవకాశాలు సన్నగిల్లుతున్నాయని మంత్రి హరీష్ రావు దృష్టికి నాయకులు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు వారితో మాట్లాడుతూ బుచ్చయ్య రాజకీయ ప్రస్థానం తనకున్న ప్రజా బలం, పార్టీలో చేస్తున్న సేవలు అధిష్టానం దృష్టిలో ఉన్నాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ భద్రాచలం నియోజవర్గంపై మంచి నిర్ణయం తీసుకుంటారని వారికి చెప్పినట్లు నాయకులు తెలిపారు. మంత్రి హరీష్ రావుని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ,బోధ బోయిన బుచ్చయ్య, నియోజక వర్గంలోని ఐదు మండలాల అధ్యక్ష కార్యదర్శులు అరికెళ్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి,గంప రాంబాబు, పెనుమల్లా రామకృష్ణ రెడ్డి, యశోద నాగేష్,బల్ల రాంబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పొంగులేటి నాయకత్వంలో కొత్తగూడెంలో గడప గడపకు కాంగ్రెస్



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 04, (మనం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు తూము చౌదరి ఆధ్వర్యంలో కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామంలో గడప గడప కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, తూము చౌదరి, ఆళ్ల మురళి పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ వనరులను కల్వకుంట్ల కుటుంబం దోచుకుంటుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్ పాలనలో గల్లీకో బెల్ట్ షాపు తప్ప జరిగిన అభివృద్ధి ఏమి లేదన్నారు. ప్రస్తుతం హడావుడిగా మొదలు పెట్టిన అభివృద్ధి పనులన్నీ కమిషన్‌ల కోసం తీసుకున్నవని అన్నారు. సామాన్య కార్యకర్తను ప్రధాన మంత్రిని చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీదేనని, గౌరవం దక్కాలన్నా, ప్రజా సేవ చేయాలన్నా కాంగ్రెస్ పార్టీనే ఒక సరైన వేదిక అన్నారు. బిఆర్ఎస్ పాలనలో పేదలకు న్యాయం జరగడం లేదన్నారు. మనం కొట్లాడి తెచ్చుకున్న ఈ తెలంగాణ రాష్ట్రం కేవలం కేసీఆర్ కుటుంబంనికి, కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా కుటుంబ సభ్యులకు మరియు వారి అనుచరులకు తప్ప పేదవాడికి లాభం ఏమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గౌస్ భాయ్, అయూబ్ ఖాన్, ఖలీల్, హేమంత్ యాదవ్, బావ్ సింగ్, అజ్మీర లైలా, చింత రమేష్, కొంపల్లి వీరయ్య, సరిత, పుష్ప, నరసింహారావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ రెడ్డి, కనకరాజు, సంపత్, రాజు, కాకా లక్ష్మయ్య, మల్లేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

- ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు, సెప్టెంబర్, 04, మనం న్యూస్ : జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను సత్వరమే నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం–స్పందన" కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డిమౌర్య అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాస్థాయి అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఇంఛార్జి కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్ళకుండా తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. ల్యాండ్ లింకేజేస్ కు సంబంధించి ఆధార్ సీడింగ్, మ్యూటేషన్స్‌కు సంబంధించి ఫార్మ్ 8 జనరేట్‌ను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్లను ఆదేశించారు. అదే విధంగా మండలాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్ల తనిఖీ 31వ తేది ఆగస్టు నుంచి జరుగుతుందని సంబంధిత ఏఈఆర్ఓ/తహశీల్దార్లు ఫిజికల్ వెరిఫికేషన్ చేసి సెప్టెంబరు 15వ తేదిలోపు తనిఖీ నివేదిక అందజేయాలన్నారు. రేషన్ బియ్యం సరఫరా చేసే ఎండియూ ఆపరేటర్లు ఇంటింటికీ వెళ్లి బియ్యం సరఫరా చెయ్యడం లేదన్న ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, అందుకుగాను సంబంధిత మండలాల తహశీల్దార్లు నెల ఒక సారి ఎండియూ ఆపరేటర్లతో సమీక్షలు నిర్వహించుకొని రేషన్ బియ్యం సజావుగా ఇంటింటికి చేరేలా చర్యలు తీసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లను జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.





### ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం- స్పందన" కార్యక్రమంలో కొన్ని వినతులు...

ఓర్వకల్లు మండలం లొద్దిపల్లె గ్రామ నివాసి సి. మద్దిలేటి, నాకు బొడుమానుపల్లి గ్రామ పొలిమేరలో సర్వే నెంబర్ 20/2, 20/3 లలో 2 ఎకరాల 37 సెంట్లు భూమి కలదు. నా భూమిని అన్ లైన్ లో నమోదు చేయించాలని కోరుతూ అర్జి సమర్పించారు. సి.బెళగల్ మండలం కొత్త కోట గ్రామ నివాసి వడ్డే చిన్న ఆంజనేయులు నాకు సర్వే నెంబర్ 71/1 లో 50 సెంట్ల భూమి కలదు. నా భూమిని ప్రభుత్వ భూమిగా నమోదు చేశారు, అలా కాకుండా నా భూమిని నా పేరు మీదనే నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వెల్దుర్తి మండలం రత్నపల్లి గ్రామము నివాసి మాదిగ హనుమంతుడు నాకు సర్వే నెంబర్ 1194 పైకి 3 ఎకరాల భూమి కలదు ఈ భూమిపై 30 సంవత్సరాల నుండి అనుభవంలో ఉన్నాను మేము ఎస్సి కులస్తులం నాకు పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ అర్జి సమర్పించారు. నందవరం మండలం టి సోమలగూడూరు గ్రామ నివాసి ఎం ప్రసాద్, నాకు సర్వే నెంబర్ 122/3లో 2 ఎకరాల 7 సెంట్ల భూమి కలదు, ఈ భూమి గత 30 సంవత్సరాల నుంచి అనుభవంలో ఉన్నది ఈ భూమిలో డి పట్టా నుండి పట్టా భూమి గా మార్పించాలని కోరుతూ అర్జి సమర్పించారు.

# రాహుల్ గాంధీ ఇండియా కూటమికి భయపడి గ్యాస్ ధర తగ్గించిన మోడీ

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు యం సుధాకర్ బాబు



కర్నూలు, సెప్టెంబర్ 04, మనం న్యూస్: రాహుల్ గాంధీకి ఇండియా కూటమికి భయపడి మోడీ దాదాపు 1200 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను 200 రూపాయలు తగ్గించారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు విమర్శించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన డిసిసి కార్యవర్గ సమావేశంలో సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ దేశంలో ముస్లిం మైనార్టీకు ఎస్టీలకు రక్షణ లేకుండా పోతుందని దీనికి ఉదాహరణ మణిపూర్ ఉదంతమే కారణమని,రాహుల్ గాంధీ గారి భారత్ జోడో పాదయాత్ర తర్వాత దేశంలో ప్రజా స్పందన చూసి మోడీకి నిద్ర పట్టడం లేదని, మోడీ పగటి కలలు కంటూ రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయించారని, ఇల్లు ఖాళీ చేయించాడని ఈ సంఘటనలపై సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందని, ఈ దేశంలో ఉన్న మైనార్టీలను ఎస్టీలను ఊచకోత కోసి వారికి ఈ దేశంలో స్థానం లేకుండా చేయాలని చూస్తున్నారని ఒకే దేశం, ఒకే ఎన్నిక అనేది ఒక స్టంటు అని ఇది ప్రజాస్వామ్య దేశంలో సాధ్యం కాదని మోడీకి తెలుసని సరిగ్గా ఎన్నికలు జరిగితే మోడి ఓడిపోతాడని అన్ని ప్రచార సాధనాల ద్వారా తెలుసుకున్న మోడీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాహుల్ గాంధీ గారిని ప్రధాని కాకుండా ఆపలేడని దేశంలో ఎవరి నోట విన్న రాహుల్ గాంధీ అంటున్నారని, రాహుల్ గాంధీ మాట్లాడే మాటలకు మోడీకి తూటాలుగా తగ్గుతున్నాయని మోడీ తప్పు చేశాడు కాబట్టి రాహుల్ గాంధీ గారి వంక ధైర్యంగా చూడలేక పోతున్నారని మోడీ ఎన్నికలు వస్తే ప్రజలు గుర్తుకు వస్తారని గ్యాస్ ధర తగ్గించడం ఎన్నికల స్టంట్ అని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో గ్యాస్ ధర 500 రూపాయలకు ఇస్తుంటే 950 ఇవ్వడం ఏంటని అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశ ప్రజలకు గ్యాస్ సిలిండర్ 500 కి ఇస్తారని, మోడీ రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి భయపడి 200 రూపాయలు గ్యాస్ ధర తగ్గించారని దేశంలో యువతలో రాహుల్ గాంధీ పై సానుభూతి పెరిగిందని రాహుల్ గాంధీ లాంటి యువకుడు ప్రధాని కావాలని దేశ యువత కోరుకుంటున్నారని ఒకప్పుడు 65 సంవత్సరాలు దాటిన వారు ఎన్నికల నుండి విరమించుకోవాలని మోడీ అన్నాడని, దానికి కట్టుబడి ఉండాలని మీ గురువు అద్వానీ గారిని పక్కన పెట్టిన మహా ఘనుడివి అని అమిత్ షా ఒక హత్య కేసులో జైలు శిక్ష అనుభవించి వచ్చిన అతనికి దేశానికి రె మంత్రి చేయడం దేశ ప్రజలు చేసుకున్న కర్మ అని సుధాకర్ బాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ డిసిసి ప్రధాన కార్యదర్శి కె సత్యనారాయణ గుప్త ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్‌సిహెచ్ బజారన్న ఆదోని ఇంచార్జ్ దేవిశెట్టి ప్రకాష్ కోడుమూరు ఇంచార్జ్ దామోదరం రాధాకష్ణ రాష్ట్ర కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ కాసిం వలి డిసిసి ఉపాధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ సీనియర్ నాయకులు నీలకంఠప్ప మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు నూర్ అహ్మద్ మైనారిటీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల డాక్టర్ సెల్ అధ్యక్షులు అమరేంద్ర రెడ్డి డిసిసి కార్యదర్శులు లాజరస్ రియాజ్ ఎజాస్ మహేంద్ర బాబు అమానుల్లా కాంగ్రెస్ నాయకులు కోఆర్డినేటర్లు బోయ కామయ్య మల్లారెడ్డి విక్టర్ జయకుమార్ జోసఫ్ నోయల్ కాంగ్రెస్ నాయ కులు వసి బాషా నాగ శేషు మిన్నెల మహిళా కాంగ్రెస్ నాయకులు సాయి భార్గవి అయ్యమ్మ మొదలగు వారు పాల్గొన్నారు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలు తగ్గించాలని ధర్నా

నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 04. (మనం న్యూస్): నందికొట్కూరు పట్టణంలో సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, బిఆర్ఆర్ నగర్ గుడిసె వాసులకుపట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ కార్యాలయం నుండి పటేల్ సెంటర్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేయడం జరిగింది .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలు తగ్గించకపోతే ఆందోళన కార్యక్రమం దశలవారుగా చేపడతామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల నాయకుడు పి పక్కిరి సాబ్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు ,సిపిఎం నాయకులు కే భాస్కర్ రెడ్డి, గోపాలకష్ణ బేస్తరాజు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ఎన్నికల ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ధరలు వంద రోజుల్లో అదుపు చేస్తామని చెప్పిన నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో ఉద్యోగాలు ఇవ్వకపోగా లక్షలాది పరిశ్రమలు మూతపడి ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారని వారు ఆరోపించారు, ధరలను అదుపు చేయకపోగా 400 గ్యాస్ సిలిండర్లు 1200 పెంచడం, పెట్రోల్, డీజిల్ ధరలు 70 నుంచి 115 కు పెంచడం ,నిత్యవసర సరుకులు ధరలు,కూరగాయల ధరలు సామాన్య, పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా పెట్టుబడుదారులు, వ్యాపారస్తులు ఆహార ధాన్యాలను గోధుమల్లో నిల్వచేసి కత్తిమ కొరత సష్టించి ధరలు విచ్చలవిడిగా పెంచి సొమ్ము చేసుకుంటున్న పాలక ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు, విద్యుత్ రంగాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తే ఆంధ్ర రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి మోడీ తీసుకున్న నిర్ణయాలను తూచి తప్పకుండా రాష్ట్రంలో అమలు చేస్తున్నారని పారారపించారు, రైతులకు బోర్లకు మీటర్లు బిగించడం, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించబోతున్నారని వారు తెలియజేశారు, విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకులను చేయడం మూలంగా రైతులకు ఇస్తున్న ఉచిత విద్యుత్తు మరియు దళితులకు, గిరిజనులకు 200 వరకు ఇస్తున్న ఉచిత విద్యుత్తు భవిష్యత్తులో రద్దవుతుందని వారు తెలియజేశారు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నగర్ కాలనీలో 15 సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలని కాలనీలో రోడ్లు మంచినీటి పైప్లైన్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు సోమవారం స్పందన కార్యక్రమంలో పాల్గొనని అధికారులను సస్పెండ్ చేయాలని వారి డిమాండ్ చేశారు, గుడిసె వాసుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బేస్తరాజు సోడా బిబి ఆంజనేయులు నాగన్న కొంగర వెంకటేశ్వర్లు కష్ణ ఏసురత్నం రామిరెడ్డి నరసింహ రామకష్ణ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# 25 లోపు ఓటర్ల జాబితాలో అన్ని మార్పులు చేర్పులు చేసే విధంగా చర్యలు చేపట్టండి

- రాష్ట్రఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

కర్నూలు, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : సెప్టెంబర్ 25 లోపు ఓటర్ల జాబితాకి సంబంధించిన అన్ని మార్పులు, చేర్పులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అదేశించారు.సోమవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ సెప్టెంబర్ 25 లోపు ఓటర్ల జాబితాకి సంబంధించిన అన్ని మార్పులు, చేర్పులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అదేశించారు. పెండింగ్ లో ఉన్న ఇంటింటి సర్వే, జంక్ క్యారెక్టర్స్‌ను సవరించి పరిష్కరించే వాటికి సంబంధించి కొన్ని జిల్లాలో ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 06.01.2022 నుండి 31.03.2023 వరకు ఓట్లను తొలగించిన వాటికి సంబంధించిన రీవెరిఫికేషన్ సెప్టెంబర్ 7 వ తేది నాటికి పూర్తి చేయాలని అన్నారు. రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్లకు సంబందించిన పనులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎఫ్ ఎల్ సి వర్క్‌షాప్ సెప్టెంబర్ 15 వ తేదీన విజయవాడలో ఎన్నికల సంఘం నిర్వహిస్తుందని, అందుకు గాను కలెక్టర్ ఒక సీనియర్ అధికారిని ఎఫ్ ఎల్ సి సూపర్‌వైజర్‌గా నియమించడంతో పాటు సంబంధిత సమావేశానికి కలెక్టర్లు, ఎఫ్ ఎల్ సి సూపర్‌వైజర్‌లు తప్పకుండా హాజరు కావాలన్నారు. క్లైయిమ్‌లు మరియు అభ్యంతరాలను అప్‌లోడ్ చేయడంలో ప్రతివారం నిర్వహిస్తున్న రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశాల మినిట్స్ అప్లోడ్ చేయడంలో పురోగతి సాధిస్తున్నారని తెలిపారు.కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ,డిఆర్ఓ నాగేశ్వరరావు, ఈఆర్ఓ మల్లికార్జునుడు, ఎన్నికల సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.




## ప్రధాన కార్యదర్శికి ఘన స్వాగతం పలికిన జిల్లా ఉన్నతాధికారులు



కర్నూలు, సెప్టెంబర్ 04, మనం న్యూస్: మంత్రాలయ శ్రీ. రాఘవేంద్ర స్వామి 352వ ఆరాధనోత్సవాలలో పాల్గొనన్న సందర్భంగా సోమవారం ఉదయం కర్నూలు పోలీసు అతిథి గహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె. ఎస్. జవహర్ రెడ్డికి జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఐజి సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పీ జి.కష్ణకాంత్, సెబ్ అదనపు ఎస్పీ కష్ణకాంత్ పటేల్, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ నాగేశ్వరరావు, ఆర్డీవో హరి ప్రసాద్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసు అతిథి గహం నుండి మంత్రాలయానికి బయలుదేరి వెళ్లారు.

## కౌతాళంలో నూతన పింఛన్లను పంపిణీ చేసిన వైసీపీ నాయకులు



కౌతాళం, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): సియం జగనన్న ఈనెల 1వ తేదీన నూతనంగా పింఛన్లు పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా చేపట్టారు.మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మరియు యువనేత ప్రదీప్ రెడ్డి, ఆదేశాల మేరకు మండల కన్వనర్ దేశాయ్ ప్రహల్లాద ఆచారి మండల కేంద్రమైన కౌతాళంలో నూతనంగా మంజూరైన పింఛన్లు 37 మందికి అనగా అవ్వ తాతా, వికలాంగులకు మరియు వితంతువులకు నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ పాల్ దినకర్, పంచాయితీ కార్యదర్శి అంజినేయులు, ఉప సర్పంచ్ సక్రి తిక్కాయ,వైస్ ఎంపీపీ బుజిస్వామి, మాజీ సర్పంచ్ అవతారం,సమద్ భాష, ఉమాపతి,రాజ్ అహమ్మద్, భీమేష్, రామకష్ణ, వీరేష్ ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

- ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్



పత్తికొండ, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : పార్ల మెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్లో బిల్లు ప్రవే శపెట్టాలని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని జరగబోయే పార్లమెంట్ సమావే శంలో బిజెపి ఎస్సీ వర్గీకరణ చేయాలని డి మాండ్ చేస్తూ సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండలోని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్ని పార్టీల నాయకులకు వినతి పత్రం ఇస్తూ జిల్లా నాయకులు రాముడు, ఠాగూర్ ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు మనోహర్ మాదిగ ఎమ్మార్పీఎస్ పత్తికొండ మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య అదేవిధంగా అనిల్ ఏలియా రాజు రవి ధను సూరి బాలన్న హనుమన్న బాబు పాల్గొనడం జరిగింది రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని పార్టీలు నాయకులు మద్దతు ఇవ్వాలని వారు కోరారు.

## కోతిరాళ్ల ఉప సర్పంచ్‌గా నాగరాజు ఏకగ్రీవ ఎన్నిక



పత్తికొండ, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : మండల పరిధిలోని కోతి రాళ్ల మజర గ్రామ పంచాయతీ కనకదిన్నె గ్రామానికి చెందిన ఉప్పర నాగరాజును ఉప సర్పంచ్‌గా మంగళవారం కోతిరాళ్ల సర్పంచ్ ఆంజనేయ,ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ ఆధ్వర్యంలో వార్డ్ మెంబర్ల తీర్మానంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పంచా యతీ కార్యదర్శి ఎం మునిస్వామి ఆధ్వ ర్యంలో ఎన్నిక నిర్వహించారు. సర్పంచ్ ఆంజనేయ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో గతంలో రెండున్నర సంవత్సరాలు ఉపసర్పంచ్‌గా పనిచేసిన వారు రాజీనామా చేయడంతో కొత్తగా కనకదీన్నే గ్రామానికి చెం దిన ఉప్పర నాగరాజును వార్డు మెంబర్ల ఏ కగ్రీవ తీర్మానంతో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నిక సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా సీఐ మురళీమోహన్ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి, గొల్ల రామాంజ నేయులు,బయటిగేరి పెద్ద గిడ్డయ్య, సెక్రటరీ శీను, సచివాలయ పోలీస్ సువర్ణ, వాలం టరీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై ధరల భారాన్ని తగ్గించాలి : సిపిఎం




వెల్దుర్తి, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు వెల్దుర్తి మండల కేంద్రంలోనీ పాత బస్టాండ్ నందు సోమవారం సిపిఎం జిల్లా నాయకులు నగేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నగేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల భారీగా నిత్యవసర వస్తువుల ధరలు, ముడి సమురు ధరలు తగ్గిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విద్యుత్ చార్జీలు పెరిగి ప్రజలకు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను సష్టిస్తుందని తెలిపారు. తక్షణమే భారీగా పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను విద్యుత్ చార్జీలను తగ్గించాలని, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని, ఒక యూనిట్కి ఒక రూపాయికే విద్యుత్ సరఫరా చేయాలనిడిమాండ్ చేశారు.కేంద్రంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, దేశవ్యాప్తంగా 33% ఉపాధి లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనిఅన్నారు.వెల్దుర్తి మండలంలో తీవ్రమైన కరువులో కూరుకుపోయిన పచ్చిమిర్చి పత్తి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఎం సిఐటియు మండల నాయకులు తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాజు,కే. రాముడు, మారెన్న, బద్రి సత్యం, దేవరాజు, వెంకటరాముడు, అనిల్, సంజీవ, మద్దయ్య, బాషా శీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు ఇప్పటికైనా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- టి.జి భరత్



కర్నూలు, సెప్టెంబర్ 04మనం న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ఎస్.ఎల్.ఎన్ గార్డెన్స్లో నిర్వహించిన 11 వ నేషనల్ లెవల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్..2023 పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఓవర్ ఆల్ ఛాంపియన్ గా మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ జట్టు నిలవగా రెండవ స్థానంలో కర్ణాటక జట్టు నిలిచింది. విజేతలకు టి.జి భరత్ చేతుల మీదుగా ట్రోఫీలు అందించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ మన దేశంలో క్రీడలకు ప్రాధాన్యత లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్నప్పటికీ చేసిందేమీ లేద న్నారు. బడ్జెట్ కేటాయింపులు ఉండవని, మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేక పోతున్నారన్నారు. క్రీడల విషయానికొస్తే ఇతర దేశాలతో పోలిస్తే మనం సిగ్గు పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తమ వంతుగా తమ టిజివి గ్రూప్స్ నుండి క్రీడలకు అవసరమైన సహకారం అందిస్తున్నామని.. ప్రభుత్వాలు పట్టించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వేల కోట్ల రూపాయలు ఉన్న బీసీసీఐతో కేంద్ర ప్రభు త్వం చర్చించి క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వస్తే బాగుంటుందన్నారు. ఇక ఈ పోటీలు నిర్వహించిన జి.కె.ఎం.ఎ. ఏపీ అసోసియేషన్ నిర్వాహకులను ఆయన అభినం దించారు. కర్నూల్లో చాలా అసోసియేషన్లు ఉన్నప్పటికీ క్రీడల నిర్వహణలో వీరు మాత్రం ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ టీం కోచ్ కీర్తన్, నేషనల్ బాడీ ప్రెసిడెంట్ ప్రేమ్, స్టేట్ బాడీ మెంబర్స్ హరి కిషన్, మహబూబ్, గోపి, నిర్వాహకులు జగదీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించి యువతకు ఉపాధి కల్పించాలి



ఓర్వకల్లు, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాగన్న డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, మండల నాయకుడు మధుసూదన్ అధ్యక్షతన ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ, సంతకాల సేకరణ, సచివాలయాల ఎదుట నిరసనలు, మండల కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమాల కోసం పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలన్నింటిని విపరీతంగా పెంచుతూ సామాన్య పేద ప్రజలపై పెనుభారాలను మోపుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అప్పుల కోసం బిజెపి ప్రభుత్వం తానా అంటే తందానా అంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో అమలుపరుస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం, ప్రజల నుంచి చెత్త పన్ను వసూలు, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడం వంటి ప్రయత్నాలు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల అన్ని రంగాల వారు ఇప్పటికే తీవ్రంగా నష్టపోయారని, దీనికి తోడు ప్రస్తుతం వర్షాలు సక్రమంగా కురవక రైతులు, వ్యవసాయ కూలీలు పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను మానుకొని, ప్రజా అనుకూల విధానాలను అవలంబించాలన్నారు. లేనిపక్షంలో రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం ఉప తహసిల్దార్ సతీష్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకుడు సుధాకర్, డివైఎఫ్ఐ నాయకుడు మహేష్, కెవిపిఎస్ నాయకుడు కష్ణుడు, పార్టీ సభ్యులు మల్లేష్, మాసుం భాష, సలాం భాష, బషీర్, రోషన్న, ఆకుల మధు, వెంకటేశ్వర్లు, హమాలీ కార్మిక సంఘం నాయకుడు ఎల్లరాజు, వ్యాకాసం నాయకుడు రామస్వామి పాల్గొన్నారు.

## రాఘవుడి సేవాలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి



మంత్రాలయం, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : ఆధ్యాత్మికక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కే.యస్ జవహర్ రెడ్డి కుటుంబ సభ్యులతో సోమవారం వచ్చారు. వీరికి మఠం ఏఏఓ మాధవ్ శెట్టి, మేనేజర్లు యస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సహయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్ లు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని, మంగళహారతి ఇచ్చారు. రాఘవేంద్రస్వామి మూల బందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి, ఫల మంత్రాక్షితలు, రాఘవేంద్రస్వామి మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. అంతకుముందు మంత్రాలయంకు చేరుకున్న డా .కే యస్ జవహర్ రెడ్డికి మంత్రాలయం వైకాపా రాష్ట్ర యువజన సభ్యులు వై. ప్రదీప్ రెడ్డి పద్మనాభ తీర్థ వసతి గహంలో బోకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం గోశాల, ఏక శిలారామ విగ్రహ తయారీ ప్రాంతాన్ని, నూతన వసతి గహాలను పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులతో కలిసి సందర్శించారు. వీరికి వెంట జిల్లా ఎస్పీ కష్ణకాంత్ , ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య, సిఐ శ్రీ నివాసులు, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎస్ఐ వేణుగోపాల్ రాజ్, ఎంపిడివో మణి మంజరి, మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు, సర్పంచ్ భీమయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

## మహానందిలో హైకోర్టు న్యాయమూర్తి



మహానంది, సెప్టెంబర్ 04, మనం న్యూస్. మహానంది పుణ్య క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి డివిఎస్ సోమయాజులు, శర్వాని దంపతులు పూజలు నిర్వహించారు. సోమవారం స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ ముఖమండపం వద్ద ఈఓ చంద్రశేఖర రెడ్డి, వేదపండితులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆనవాయితీ ప్రకారం కళ్యాణ మండపంలో వేదపండితుల ఆశీర్వచనం మధ్య స్వామివార్ల ఫొటోను,ప్రసాదాలను అందజేసి కండువాతో సన్మానించారు. వారి వెంట నంద్యాల తాలూకా సి ఐ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్





నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 04. మనం న్యూస్: జగనన్నకు చెబుదాం - స్పందన ఫిర్యాదులను ప్రజలు సంతప్తి చెందేస్థాయిలో నాణ్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత ధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో కలెక్టరుతోపాటు డిఆర్వో పుల్లయ్య తదితర జిల్లాధికారులు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను ప్రజలు సంతప్తి చెందేస్థాయిలో నిర్ణీత గడువులోగా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రజా విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి పరిష్కరించాలన్నారు. అర్జీదారులు సంతప్తి చెందే స్థాయిలో పరిష్కరించకపోతే మళ్లీ రీఓపెన్ అయ్యే అవకాశముందన్నారు. జగనన్నకు చెబుదాం ఆడిట్లో ప్రజలు అసంతప్తి చెందిన కేసులు, రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దష్టికి సారించి పరిశీలించాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు 1) నంద్యాల మండలం చాపిరేవుల గ్రామస్థులకు గవర్నమెంట్ వారు 1972 వ సంవత్సరములో ఎస్సీ,ఎస్టీ, బీసీ, బీసీ - ఈ వారికి మొత్తం 32 సభ్యులకు పాండురంగాపురం గ్రామంలో సర్వే నంబర్ 349/1 లో 8.50, 349/2లో 3.88 ఏకరాలు గల భూమిని డీ పట్టాగా చేయించి ఇచ్చినారని. మేము అప్పటినుండి ఆ భూమిని సాగు చేసుకొంటున్నామని అయితే భూమికి సంబంధించిన పత్రాలు, ఆన్లైన్ నందు పేర్లు గాని, పట్టాదారు పాసుపుస్తకాలు గాని లేవు. మా కుటుంబాలు ఈ భూముల పైనే ఆధారపడి జీవిస్తున్నామని మాపై దయవుంచి ఈసీ, ఆర్వోఆర్, ఆన్లైన్ లో మా పేర్ల మీద పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్కు దరఖాస్తు సమర్పించుకున్నారు.2) నంద్యాల పట్టణం నూనెపల్లెకు చెందిన బి.శశికళ నంద్యాల ఎమ్మార్వో కార్యాలయంలో జులై నెలలో లీగల్ హైర్ సర్టిఫికేట్ కోసం అప్లై చేస్తే ఇంత వరకు రాలేదని నాపై దయ వుంచి లీగల్ హైర్ సర్టిఫికేట్ ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్కు దరఖాస్తును సమర్పించుకున్నారు.3) పాములపాడు మండలం కొత్త భానకచెర్ల గ్రామ వాస్తవ్యుడు శ్రీనివాసులు తన కుమారుడు అనారోగ్య కారణంగా మరణించాడని, నా భార్యకు కూడా ఆరోగ్యం సరిగా లేదని.... కూలీ పనులు చేసుకుంటున్న నాకు ఇంకా ఇద్దరు పిల్లలు ఉన్నారని... పోషణ నిమిత్తం ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందించగలరు అని కోరుతూ జిల్లా కలెక్టర్కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 142 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, ఇతర జిల్లా. దికారులు పాల్గొన్నారు.

## పోస్టులు భర్తీ చేయాలని కళ్లకు గంతలు కట్టుకొని నిరసన




పత్తికొండ సెప్టెంబర్ 04, మనం న్యూస్: పత్తి కొండలో ఉన్నటువంటి పుచ్చకాయల మాడ రోడ్డులో ఉన్న ఏపీ మోడల్ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులుకు బోధించడానికి ఉపాధ్యాయులు ఏర్పాటు చేయాలని ఏ ఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం ముందర కళ్లకుగంతలు కట్టు కొని నిరసన తెలియజేస్తూ ఆర్డిఓ మోహన్ దాస్కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపా ధ్యక్షుడు అల్తాఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయ కులు మోహన్ మాట్లాడుతూ పత్తికొండలో ఏపీ మోడల్ స్కూల్ లో మరియు కాలేజీల్లో విద్యార్థులకు బోధించడానికి బోటనీ మాథె మాటిక్స్ జోయాలాజి ఇంగ్లీష్ టీచర్ లేరు అని తక్షణమే టీచర్స్ నియమించాలని ఎన్నోసార్లు అధికారులకు వినతి పత్రాలు అందించిన ఏక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అని ఆగస్టు 28వతేదీన ఆర్డీవో కార్యాలన్నీ ముట్టడించిన అధికారులు స్పందించడం లేదని దాదాపుగా విద్యా సంవత్సరం మొదలై నాలుగు నెలలు కావస్తున్నా కూడా ఏపీ మోడల్ స్కూల్లో ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయలేకపోవడం చాలా సిగ్గుచేటు ఈ నిర్లక్ష్యానికి ముఖ్యంగా పత్తికొండ విద్యాశాఖ మొద్దు నిద్ర అని చెప్పవచ్చు జూన్ నెల నుంచి ఎంఈఓ, ఎమ్మార్వో, ఆర్డీవోకి వినతి పత్రాలు అందించినప్పటికీ ఆ వినతి పత్రాలు చెత్త బుట్టలోకి పోతున్నాయి తప్ప విద్యార్థుల పట్ల ప్రత్యేక దష్టి పెట్టి విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేద్దామన్న ఆలోచన అధికారులకు పట్టడం లేదు,అని వీలై నంత త్వరగా ఉపాధ్యాయులను నియ మించాలని ఆర్డీవో కలెక్టర్ దష్టికి తీసుకొని పోయిన ఉపాధ్యాయులను ని యమించక పోవడం బాధాకరమైన విషయ మని వారు తెలిపారు వినతి పత్రం అందిం చిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ కలెక్టర్ దష్టికి మీరు ఇచ్చిన వినతి పత్రం తీసుకొని పోయామని త్వరలోనే ఉపా ధ్యాయులను నియమిస్తారని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి రమేష్ మండల సహాయ కార్యదర్శి అహ్మద్ మండల ఉపాధ్యక్షులు హరి నాయకులు విష్ణు జావిద్ శివ హరి తదితరులు పాల్గొన్నారు

## గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి



గోనెగండ్ల, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): మండల కేంద్రమైన గోనెగండ్లలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆధ్వర్యంలో సోమవారం పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను, విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని, త్రాగు సాగు నీటి సమస్యలను పరిష్కరించి, గహాల పెండింగ్ బిల్లులు తక్షణమే ఇవ్వాలని, ప్రధానంగా గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరుతూ ధర్నా నిర్వహించారు.సిపిఎం మండల నాయకులు మారేష్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఆనంద్ బాబు, మండల కేంద్ర శాఖ కార్యదర్శులు కరుణాకర్, దండు ఖాజా లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అదుపు లేకుండా ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు 450 రూపాయలు ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం 1200కు చేరిందని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 200 రూపాయలు వంటగ్యాస్ సిలిండర్ ధర తగ్గించి డబ్బాలు కొట్టుకుంటుందన్నారు. అలాగే పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకీ ఆకాశాన్ని అంటుతున్నాయని, మేము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామన్న రాష్ట్ర పాలకులు ఇచ్చిన మాటను గాలికి వదిలేసి ఇప్పటికీ 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని విమర్శించారు. ప్రస్తుతం ట్రూ ఆఫ్ చార్జీలు, సర్చార్జీలు, కస్టమర్ చార్జీలు వంటి పేర్లతో రెట్టింపు భారాన్ని సామాన్య ప్రజలపై మోపడం బాధాకరమన్నారు. దేశంలో మరియు రాష్ట్రంలో యువత ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కరువై డిగ్రీ, పీజీ, పీహెచ్డీలు చదివిన యువత కూడా నేడు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి కూలి పనులు చేస్తున్నారన్నారు. గోనెగండ్ల మండలంలో సరైన సమయంలో వర్షాలు రాక మండలంలోని రైతులు సంపూర్ణంగా నష్టపోయారని, గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలన్నారు. మండలంలో గాజు లదిన్నె ప్రాజెక్టు ఉన్న గోనెగండ్ల మండలానికి మాత్రం తాగు సాగు నీటి కరువు తప్పడం లేదని, కావున గాజులదిన్నె ప్రాజెక్టు నీటిని మండల ప్రజానీకానికి త్రాగు సాగునీటి కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో రహదారులు, మురుగు కాలువలను నిర్మించి పెండింగ్ గహాల బిల్లులను గ్రామాల్లోని పారిశుధ్య సమస్యలను స్మశాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు మాదన్న, కాటికాపరు సంఘం నాయకులు మల్లికార్జున రంగన్న, చర్మకారుల సంఘం నాయకులు చెవిటి రంగన్న, నాయకులు జి. రంగన్న, నరసింహుడు, దేవన్న, గిడ్డయ్య, మాణిక్యం, రంగన్న లతోపాటు గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్య వైజ్ఞానిక తరగతులను విజయవంతం చేయాలి

- క్లస్టర్ యూనివర్సిటీ వీసి సాయి గోపాల్ చేతుల మీద పోస్టర్ విడుదల
- పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మహేంద్ర బాబు



కర్నూలు, సెప్టెంబర్ 04, మనం న్యూస్ :ఈ నెల 8,9,10 తేదీలలో తిరుపతి నగరంలో జరుగు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులను విజయవంతం చేయాలని పీ.డీ.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక కర్నూల్ పట్టణంలో క్లస్టర్ యూనివార్సిటీ నందు వైస్ ఛాన్సలర్ (వీసి) సాయి గోపాల్ చేతులు మీదుగా పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మహేంద్ర బాబు మాట్లాడుతూ పీ డీ ఎస్ యూ నిర్మాత కామ్రేడ్ జార్జిరెడ్డి జన్మించిన చిత్తూరు జిల్లా కేంద్రంలో తిరుపతి నగరంలో రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయని అన్నారు. మొదటిరోజు జార్జిరెడ్డి స్వగ్రామమైన చల్లవారిపల్లె నుండి ఎస్వీ యూనివర్సిటీ వరకు జార్జి రెడ్డి స్మారక బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా జార్జిరెడ్డి సహచరులు ప్రదీప్ గారు, జార్జిరెడ్డి మూవీ హీరో డైరెక్టర్ హాజరైతారని అన్నారు. అదేవిధంగా 9,10 తేదీలలో తిరుపతి నగరంలో రాజకీయ క్లాసులో నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని ఈ విద్యా విధానం ద్వారా విద్య కాసాయికరణ ప్రైవేటీకరణ చేస్తూ విద్య వ్యవస్థను నాశనం చేయడానికి పూనుకున్నాడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా విధానాన్ని అమలు చేస్తూ 3,4,5 తరగతులను విలీనం చేయడం ద్వారా 4200 ప్రాథమిక పాఠశాలలో మూసివేశారని అన్నారు. రాష్ట్రంలో ఏకోపాధ్యాయ ఉన్న పాఠశాలలు 9602 ఉన్నాయని అన్నారు. విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మెడికల్ విద్యను వ్యాపారంగా చేస్తున్నటువంటి జీవో నెంబర్ 107,108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించు కోవడం కోసం రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయని ఈ తరగతులను జయప్రదం చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్, నాయకులు అస్లాం, వీరేష్, రెహానా, సునీత, ప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.నగరం ఉప సర్పంచుగా షేక్ మహబూబ్ బాష



వెల్దుర్తి, సెప్టెంబర్ 04, మనంన్యూస్ వెల్దుర్తి మండల పరిధిలోనీ ఎల్. నగరం ఉప సర్పంచు గామూడవ వార్డు మెంబర్ షేక్ మహబూబ్ బాష ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. ఈమేరకు సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు,పంచాయతీ సిబ్బంది మహబూబ్ బాషాకు ధ్రువీకరణపత్రం అందజేశారు. అనంతరం కొత్తగా మంజూరు అయిన పింఛన్లను ఉప సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వైకాపా మద్దతుదారుడిగాఏకగ్రీవంగా ఎన్నికైన ఉప సర్పంచుకు మండల, గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ ఉద్యోగులుసన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజీ జెడ్పిటిసి దేశాయి సమీర్ రెడ్డి ,విస్తరణ అధికారి నరసింహులు, పంచాయతి సెక్రటరీ దేవమ్మ, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు



గోనెగండ్ల, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): సమాజంలో దేనినైనా సాధించాలంటే అది కేవలం విద్య వలనే సాధ్యం కనుక ఆవిధ్యను అందించి అజ్ఞానమనే చీకటిలో ఉన్నవారిని విజ్ఞానమనే దారిని చూపి విద్యార్థుల జీవి తాలలో వెలుగులు నింపే గురువుల పూజించుకోవలసిన అవశ్యకత అందరిపై ఉందని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యస్. నరసింహులు అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిలో ఉన్న ప్రతిభా పాటవాలను గుర్తించి వాటికి మెరుగులు దిద్ది విద్యార్థుల ఉన్నతమైన భవిత్యానికి బాటలు వేసి నిరంతరం తనను తాను మలచుకుంటూ,పాఠాలు నేర్చుకుంటూ ఉండే ఉపాధ్యాయులు విద్యార్థులను భావి భారత పౌరులుగా తయారుచేసే ఉపాధ్యాయ వత్తి అంటే ఎంతో ఇష్టమని భావించి పుష్పాలలాగా పరిమళించే చిన్నారుల నవ్వులతో గడపడం అంటే ఇంకా ఇష్టమని చెప్పి ఉపాధ్యాయునిగా ఉపాధ్యాయ రంగంలో నికి ప్రవేశించి ఉపాధ్యాయ వత్తికే వన్నె తెచ్చిన మహనీయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్.సర్వేపల్లి రాధాకష్ణన్ కీ ఉపాధ్యాయ వత్తిపై ఉన్న మక్కువకు చిహ్నంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.ఒకప్పుడు తల్లిదండ్రుల తర్వాత గురువునే తండ్రిగా భావించే పరిస్థితి అని ఇప్పుడు గురువంటే విలువలేని పరిస్థితికీ నేటి సమాజం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఆధునిక యుగంలో గురువులను బరువుగా భావించి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న సమాజం ఇప్పటికైనా మేల్కొని మెరుగైన సమ సమాజ స్థాపనకు వారధిగా ఉండే గురువులను పూజించుకోవలసిన అవసరం ఎప్పటికైనా ఉందని తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల మంచి భవిష్యత్తుకు తోడ్పడుతూ విద్యారంగం పరంగా, భావోద్వేగ పరంగా, సామాజికంగా, ప్రవర్తన పరంగా విద్యార్థులకు ఎన్నో విషయాలు బోధించి విద్యార్థి సర్వతోముఖాభివద్ధికి మార్గ నిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.


## తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ఆంధ్ర రాష్ట్ర అభివద్ధి

- హొళగుంద పట్టణంలో తెలుగుదేశం పార్టీ ''భవిష్యత్ కు గ్యారంటీ'' కార్యక్రమం
- వర్షంలోనూ కార్యక్రమం కొనసాగించిన నాయకులు, కార్యకర్తలు



హొళగుంద, సెప్టెంబర్ 04, మనం న్యూస్:ఆంధ్ర రాష్ట్రం అభివద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని హొళగుంద మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. సోమవారము నాడు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా హొళగుంద మండలం టిడిపి కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ''భవిష్యత్ కు గ్యారంటీ'' కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా హొళగుంద పట్టణంలో పలు కాలనీలలో పర్యటించి ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ మినీమేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మా ట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్షేమం పేరుతో రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందని, ఆంధ్ర రాష్ట్రం అభివద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లెగుంద మండల కన్వీనర్ తిప్పయ్య, సిబిఎన్ ఆర్మీ మోయిన్,సీనియర్ నాయకులు గాదిలింగ, జుమ్మ సలీం, తిప్పన్న, నూర్, రమంజీ, గోవిందు,మల్లయ్య, యువ నాయకులు మంజునాథ్ గౌడ్, సురేష్ గౌడ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కోట్ల యూత్, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## భారత ఓపెనర్ల జోరుకు వరుణుడు బ్రేక్.. ఓవర్లను కుదిస్తారా..?

భారత్, నేపాల్ మ్యాచ్‌కు మరోసారి వరుణుడు అంతరాయం కలిగించాడు. టీమిండియా ఇన్నింగ్స్ ఆరంభమైన రెండు ఓవర్లకే వర్షం మొదలైంది. ఈసారి చినుకులు పెద్దగా పడుతున్నాయి. దాంతో, స్టేడియం మొత్తాన్ని సిబ్బంది కవర్లతో కప్పేశారు. ఓపెనర్లు రోహిత్ శర్మ(4), శుభ్మన్ గిల్(12) ధాటిగా ఇన్నింగ్స్ ప్రారంభించారు. లక్ష్యం చిన్నదే అయినప్పటికీ రన్‌రేట్ దృష్టిలో పెట్టుకొని మొదటి ఓవర్ నుంచి నేపాల్ బౌలర్లపై విరుచుకు పడ్డారు. అయితే.. వర్షం కారణంగా ఓవర్లను కుదించే అవకాశం ఉంది. ఒకవేళ మ్యాచ్ రద్దు అయితే.. ఇరుజట్లకు చెరొక పాయింట్ కేటాయిస్తారు. మొదట బ్యాటింగ్ చేసిన నేపాల్ 230 పరుగులు చేసింది. యువ ఓపెనర్ అసిఫ్ షేక్ (58) అర్ధ శతకంలో జట్టు భారీ స్కోర్కు బాటలు వేశాడు. చివర్లో సొంపల్ కమీ (48) ధనాధన్ ఇన్నింగ్స్‌తో జట్టు స్కోర్ 200 దాటించాడు. 48వ ఓవర్లో షమీ కమీని ఔట్ చేశాడు. అదే ఓవర్లో సందీప్ లమిచానే (9) రనౌటయ్యాడు. చివరి వికెట్గా వచ్చిన లలిత్ రాజ్బన్షీ(0)ని సిరాజ్ బౌల్ చేయడంతో నేపాల్ 230 రన్స్‌కు పరిమితమైంది. భారత బౌలర్లలో జడేజా, సిరాజ్ మూడేసి వికెట్లు పడగొట్టారు.

## భారత్ ఘన విజయం




పల్లెకెలె: ఆసియాకప్ 2023లో టీమిండియా తొలి విజయాన్నందుకుంది. నేపాల్తో సోమవారం జరిగిన మ్యాచ్లో డక్వర్త్ లూయిస్ ప్రకారం 10 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో రోహిత్ సేన సూపర్-4కు అర్హత సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్లో భారత ఓపెనర్లు రోహిత్ శర్మ(59 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సులతో 74 నాటౌట్), శుభ్మన్ గిల్(62 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్తో 67 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈ మ్యాచ్లో టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన నేపాల్ 48.2 ఓవర్లలో 230 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ ఆసిఫ్ షేక్(97 బంతుల్లో 8 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. సోంపల్ కమీ(56 బంతుల్లో ఫోర్, 2 సిక్సులతో 48) త్రుటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. మరో ఓపెనర్ కుశాల్ భుర్టెల్(25 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులతో 38) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/61), రవీంద్ర జడేజా(3/40) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, హార్దిక్ పాండ్యా, శార్దూల్ ఠాకూర్ తలో వికెట్ తీసారు. భారత ఆటగాళ్ల చెత్త ఫీల్డింగ్.. నేపాల్కు కలిసొచ్చింది. అనంతర టీమిండియా 20.1 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 147 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. 231 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఇన్నింగ్స్కు వర్షం అంతరాయం కలిగించింది. ఆట ఆగిపోయే సమయానికి భారత్ 2.1 ఓవర్లలో 17 పరుగులు చేసింది. భారీ వర్షం కారణంగా మ్యాచ్ గంట పాటు నిలిచి పోయింది. వర్షం తగ్గడంతో మ్యాచ్ను 23 ఓవర్లకు కుదించి భారత్ లక్ష్యాన్ని డక్వర్త్ లూయిస్ ప్రకారం 145గా నిర్ణయించారు.

మ్యాచ్ పున:ప్రారంభమైన తర్వాత భారత ఓపెనర్లు శుభ్మన్ గిల్, రోహిత్ శర్మ ధాటిగా ఆడారు. ఓవర్కో బౌండరీ బాదుతూ టీ20 ఫార్మాట్ తరహాలో చెలరేగారు. సందీప్ లమిచ్చనే బౌలింగ్లో సిక్సర్ బాదిన రోహిత్.. తన అసలు సిసలు ఆట చూపించాడు. గిల్ సైతం సిక్సర్తో వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఈ ఇద్దరి ధాటికి టీమిండియా 9 ఓవర్లలోనే 61 పరుగులు చేసింది. లమిచ్చనే వేసిన 11వ ఓవర్లో 4, 6 బాదిన రోహిత్.. మరుసటి ఓవర్లో మరో సిక్సర్ బాదాడు. ఇదే జోరులో మరో బౌండరీ బాదిన రోహిత్ 39 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ వెంటనే శుభ్మన్ గిల్ కూడా బౌండరీ బాది 46 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. ఇదే జోరును చివరి వరకు కొనసాగించి మ్యాచ్ను ముగించారు.

## ఫీల్డింగ్‌లో అట్టడుగున మన జట్టే




ఆసియా కప్‌లో నేపాల్తో జరిగిన మ్యాచ్లో టీమ్ ఇండియా పేలవమైన ఫీల్డింగ్ చేసింది. అపార అనుభవం ఉన్న ఆటగాళ్లు సైతం.. కొత్త కుర్రాళ్లలా తడబడి ప్రత్యర్థికి ఇతోధిక సాయం చేశారు. విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ సులువైన క్యాచ్లు వదిలేసి విమ ర్శల పాలవ్వగా.. మిగిలిన వాళ్లు కూడా మైదానంలో పెద్దగా ఆకట్టుకో లేకపోయారు. తొలి 5 ఓవర్లలోనే నేపాల్ బ్యాటర్లు ఇచ్చిన మూడు క్యాచ్లు నేలపాలు చేశారు. దీంతో ఆ జట్టు మంచి స్కోరు చేయగలిగింది. ఇప్పుడు అనే కాదు 2019 వన్డే ప్రపంచ కప్ తర్వాత ఇతర జట్లతో పోల్చుకుంటే.. టీమ్ ఇండియా ఫీల్డింగే పేలవంగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

### క్యాచ్ జారవిడిచిన కోహ్లీ

ఈ జాబితాలో 75.1 శాతంతో భారత్ తొమ్మిదో స్థానంలో ఉంది. చేతిలోకి వచ్చిన క్యాచ్లు కూడా వదిలేస్తారనే ముద్ర పడ్డ పాకిస్థాన్ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉండటం గమనార్హం. 82.8 శాతం క్యాచ్లు పట్టే సామర్థ్యంతో ఇంగ్లండ్ అగ్రస్థానంలో ఉంది. పాకిస్థాన్ (81.6 శాతం), న్యూజిలాండ్ (80.9 శాతం) వరుసగా ద్వితీయ, తృతీయ ప్లేస్లో నిలిచాయి. బంగ్లాదేశ్ కూడా (75.8 శాతం) భారత జట్టు కంటే మెరుగైన స్థానంలో ఉండటం కొసమెరుపు. వన్డే ప్రపంచ కప్ ప్రారంభానికి ఇంకా నెల రోజుల వ్యవధి మాత్రమే ఉండగా.. మన వాళ్ల ఫీల్డింగ్ మేనేజ్మెంట్తో పాటు అభిమానులను కలవరపెడుతోంది.

మనం సినిమా
manamcinema



## అసిస్టెంట్ పెళ్లిలో రష్మిక..

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన అసిస్టెంట్ పెళ్లికి హాజరైన సంగతి తెలిసిందే. హైదరాబాద్‌లో జరిగిన తన అసిస్టెంట్ సాయి పెళ్లికి రష్మిక హాజరవ్వడం, ఆమె రాకతో అక్కడున్న వారు ఆనందంతో పొంగిపోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఐతే, నూతన జంటను ఆశీర్వదించే క్రమంలో రష్మిక ఇచ్చిన రియాక్షన్స్ నెటిజన్లను సైతం ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం దానికి సంబంధించిన ఫోటోలు, వీడియో వైరల్ అవుతున్నాయి. మొత్తమ్మీద తన అసిస్టెంట్ పెళ్లికి వెళ్లి రష్మిక తన పెద్ద మనసును చాటుకుంది. అన్నట్టు రష్మిక మందన్న ఇటు సౌత్ సినిమాలతో పాటు అటు బాలీవుడ్ సినిమాలను సైతం చేస్తోంది. ఇప్పటికే రష్మిక మందన్నకి పాన్ ఇండియా హీరోయిన్ ఇమేజ్ వచ్చింది. పైగా నేషనల్ క్రష్ ఇమేజ్‌తో తనదైన ఇమేజ్ సొంతం చేసుకుంది. ఇక రష్మిక హీరోయిన్‌గా నటించిన యానిమల్ రిలీజ్‌కి రెడీ అవుతోంది. ఇందులో రణ్ భీర్ కపూర్ హీరో సందీప్ వంగా దర్శకత్వం వహించారు. అలాగే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియా మూవీ పుష్ప 2లోనూ ఈ శాండిల్ వుడ్ బ్యూటీ నటిస్తోంది.

## పవన్ వీరమల్లు రిలీజ్ అప్పుడే

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ దే కాల్ హిమ్ ఏ మరియు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాలలో తదుపరి కనిపించనున్నారు. మరోవైపు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో హరిహర వీరమల్లు అనే పీరియాడికల్ ఫ్లిక్ చేస్తున్నాడు. రూల్స్ రంజన్ ప్రెస్ మీట్ సందర్భంగా చిత్ర నిర్మాత ఏఎమ్ రత్నం కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. హరి హర వీరమల్లు సినిమా షూటింగ్, విడుదల తేదీకి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ గారు ఇతర సినిమాలు , రాజకీయాలతో కూడా బిజీగా ఉన్నారు. ఈలోగా, హరిహర వీర మల్లు పీరియాడికల్ డ్రామా కాబట్టి సెట్స్ వేయడానికి సమయం పడుతుంది. కాబట్టి సినిమా పూర్తి కావడానికి ఇంకొన్ని నెలలు పడుతుంది అని అన్నారు. 2023 చివరి నాటికి షూటింగ్ మొత్తం పూర్తి చేసి, ఎన్నికలలోపు సినిమాను విడుదల చేస్తాం అని తెలిపారు.

## చీరకట్టులో అనసూయ సింగారం

లేటెస్ట్ ఫోజులతో ఎప్పటికప్పుడు యువతని చిత్తు చేస్తూనే ఉంది అనసూయ భరద్వాజ్. సోషల్ మీడియాలో అనసూయ భరద్వాజ్ శారీలో దిగిన ఫోజులు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. చీరకట్టులో అనసూయ సింగారం.. ముఖ్యంగా ఆమె సొగసుల అందాల మయం నెటిజన్లను చాలా బాగా ఆకట్టుకుంటుంది. ఆ ఆకు పచ్చని పల్చటి చీరలో తన అందా లను చూపించింది అనసూయ. పైగా ట్రెడిషనల్ ఫోటో షూట్‌లో కూడా ఫైరింగ్ పోజులివ్వడం ఒక్క అనసూయకే చెల్లింది. దీంతో, అనసూయ ఫోటోలు సామాజిక మాధ్యమాలను షేక్ చేస్తున్నాయి, ఏది ఏమైనా అనసూయ అందాల డోస్ రోజురోజుకు పెరుగుతూ పోతుండటంతో నెటిజన్లు బెంబెలెత్తి పోతున్నారు. ఆమె అందాల దాడికి ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.





## మీనాక్షి అందాల విధ్వంసం

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. దాంతో మీనాక్షి చౌదరికి సోషల్ మీడియాలో ఫుల్ క్రేజ్ వచ్చింది. ఇప్పుడు ఆ క్రేజ్‌కి తగ్గట్టు మీనాక్షి చౌదరి మోస్ట్ గ్లామరస్ పిక్స్ సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా ఎరుపు అందాల లుక్స్‌లో మీనాక్షి చౌదరి మెరిసిపోతూ కనిపించింది. దీనికితోడు ఈమె హాట్ నెస్ చూస్తే ఐటమ్ హీరోయిన్లకి కూడా అసూయ కలుగుతుంది. ఆ స్థాయిలో మీనాక్షి చౌదరి గ్లామర్ హైలైట్ అయ్యింది. అసలు గత కొంత కాలంగా ఎప్పటికప్పుడు ఘాటు ఫోజులతో ఒక ఊపు ఊపేస్తోన్న మీనాక్షి చౌదరి.. ప్రస్తుతం మరో హాట్ ఫోటోషూట్‌తో కుర్రాళ్లకు పిచ్చెక్కించింది. మీనాక్షి చౌదరి ఫిట్‌నెస్ అండ్ గ్లామర్ విషయంలో ఎప్పుడూ కేరింగ్‌గా ఉంటుంది. అందుకే, మతిపోగొట్టే ఒంపు సొంపులతో తెగ ఆకట్టుకుంటోంది. రెడ్ కలర్ డ్రెస్‌లో నిలువెల్లా పరువాల మోత మోగిస్తూ మీనాక్షి చౌదరి ఇచ్చిన ఆ ఫోజులు విధ్వంసం ఐతే సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా ఆమె క్లీవేజ్ అందాలు నాజూకైన హీరోయిన్లకు సైతం చెమటలు పట్టించే విధంగా ఉన్నాయి. మొత్తమ్మీద మీనాక్షి చౌదరి ప్రస్తుతం రచ్చ చేస్తోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.